# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | అదివారం 07-04-2024 | సంపుటి: 17 | సంచిక: 28 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సిబిఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్



న్యూఢిల్లీ,ఏప్రిల్6: భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ మిగతా 2లో..

## కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణెశ్



న్యూఢిల్లీ,ఏప్రిల్6: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీగణెశిష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ మిగతా 2లో..

## మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం

### కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది

### ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు

### అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు



జయపుర,ఏప్రిల్6: నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ మిగతా 12లో..

## తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలుచేసి చూపాం




### పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

### కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ

### రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ

- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదుజమ
- నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కల్పన
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ
- గత సిఎం కేసీఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని తొక్కుతాం
- నమో అంటే.. నమ్మించి మోసం చేయడం
- ఇచ్చిన హామీలు అమలుచేయని మోడీకి ఓటెందుకు?
- మద్దతు ధరలు ఇవ్వనందుకా.. రైతులను కాల్చిచంపినందుకా?
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..?
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కేసీఆర్ ఇష్టంవచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడే..

### తుక్కుగూడ సభలో ఘాటువిమర్శలు చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్6: నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి మిగతా 2లో..

## పార్లమెంట్ పరిధిలోకి ఈడీ, సీబీఐ

### దర్యాప్తులో నిష్పాక్షికతకు ప్రాధాన్యం

### సీపీఐ మేనిఫెస్టో విడుదల చేసిన రాజా

న్యూఢిల్లీ,ఏప్రిల్6: లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను సీపీఐ విడుదల చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా శనివారంనాడిక్కడ ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను పార్లమెంటు పరిధిలోకి తెస్తామని హామీ ఇచ్చింది. తద్వారా వారి దర్యాప్తులో నిష్పాక్షికతకు అవకాశం కల్పించడం, అనవసర జోక్యాన్ని నివారించడం జరుగుతుందని తెలిపింది. ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, సెక్యులరిజం, ఫెడరలిజం సిద్ధాంతాలను ప్రమోట్ చేసేందుకు సీపీఐ పోరాటం సాగిస్తుందని డి.రాజా తెలిపారు. పెరుగుతున్న అసమానత్వాన్ని తొలగించేందుకు మిగతా 12లో..

## ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్



### ముగ్గురు మావోయిస్టుల హతం

ములుగు,ఏప్రిల్6: వెంకటాపురం కర్రెగుట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావోయిస్టు ప్రబావిత మిగతా 12లో..

## భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

### మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ,ఏప్రిల్6: భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల పక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను (ఎఐ) అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. మిగతా 12లో..




## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ

### గవర్నర్‌ను కలసి కోరిన బిజెపి బృందం

### సిబిఐకి అప్పగిస్తేనే దోషులు బయటపడతారు

### రేవంత్ సర్కార్ ఉదాసీనంగా ఉందన్న లక్ష్మణ్



హైదరాబాద్,ఏప్రిల్6: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కోరింది. ట్యాపింగ్ కేసు పూర్తి వివరాలతో ముఖ్య నాయకులంతా ఓ లేఖ రాశారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు మిగతా 12లో..

## మండుటెండల్లో చల్లటి వార్త

### రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు

### వాతావరణశాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్6: ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, మిగతా 12లో..

## వివేకా హంతకులు దర్జాగా ఉన్నారు

### వ్యవస్థలు ఏమీ చేయలేక పోతున్నాయ్

### హంతకులు చట్టసభలకు వెళ్లొద్దన్నదే లక్ష్యం

### షర్మిల రాజకీయంగా ఎదగకుండా కుట్రలు

### హైదరాబాద్‌లో సునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్




హైదరాబాద్,ఏప్రిల్6: వైఎస్ వివేకాను హత్య చేసిన వారు దర్జాగా బయట తిరుగుతుంటే.. వ్యవస్థలు ఏమీ చేయలేకపోతున్నాయని ఆయన కుమార్తె డాక్టర్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 12లో..

## హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

### వైప్లస్ సెక్యూరి కల్పిస్తూ హోంశాఖ ఉత్తర్వులు



న్యూఢిల్లీ,ఏప్రిల్6: బీజేపీ తరపున పోటీచేస్తున్న హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు భద్రత పెంచారు. హైదరాబాద్ అనేది ఎంత సెన్సిటీవ్ నియోజకవర్గమో అందరికీ తెలిసిన విషయమే. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తున్న మిగతా 12లో..

## కోడ్ అమల్లోలుతో విస్తృత తనిఖీలు

### రూ. 49. 2 కోట్ల విలువైన నగదు, మద్యం, స్వాధీనం

హైదరాబాద్,ఏప్రిల్6: తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రూ. 49. 2 కోట్ల రూపాయల విలువైన నగదు, మద్యం, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలంగాణ డీజీపీ రవి గుప్తా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 466 పోలీసు ÷÷-లయింగ్ స్క్వాడ్‌లను , 85 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, వీరి తనిఖీల్లో రూ. 31. 12 కోట్లు నగదును, రూ. 3.21 కోట్ల విలువ గల మద్యాన్ని పట్టుకున్నామని వివరించారు. రూ. 5.41 కోట్ల విలువగల నార్కోటిక్స్ డ్రగ్స్‌ను, రూ. 7.66 కోట్ల విలువ గల 16.897 కిలోల బంగారం, 36.532 కిలోల సిల్వర్‌ను పట్టుకున్నామన్నారు. మరో కోటి 62 లక్షల రూపాయల విలువ గల వస్తువును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. 6,647 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్, 8 లైసెన్స్ లేని ఆయుధాలను సీజ్ చేశామని తెలిపారు. అదేవిధంగా జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లను, విద్యుత్ వైర్లను, పేలుడు సామగ్రిని పట్టుకున్నామని డీజీపీ వివరించారు.



## హుజూరాబాద్‌లో విషాద ఘటన

### టిప్పర్ బోల్తాపడి ముగ్గురు దుర్మరణం

కరీంనగర్,ఏప్రిల్6: హుజూరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. టిప్పర్ బోల్తాపడి అందులో ఉన్న మట్టి మీద పడడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులు, ఒక యువకుడు మృతి చెందారు. ఈ సంఘటన హుజూరాబాద్‌లోని బోర్నపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామం నుంచి హుజూరాబాద్‌కు మట్టితో ట్రక్కు బయలుదేరింది. మిగతా 12లో..

# అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణపై అవగాహన కార్యక్రమం
## ఎంపీడీవో రాజ్ వీర్ ఆధ్వర్యంలో దిశా నిర్దేశం



నేరడిగొండ ఏప్రిల్ 6( ప్రజాజ్యోతి ):

నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంతకుముందు ఉన్న కమిటీలను రద్దు చేస్తూ నూతనంగా అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం నిర్ణయం మేరకు మహిళా స్వయం సహాయక సంఘాల సేవలను ఈ కమిటీలలో భాగస్వాములను చేస్తూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన దరిమిలా ఆ కమిటీల నిర్వహణ బాధ్యతలపై శనివారం, నేరడిగొండ మండల కేంద్రంలోని ఐకెపి సమావేశ మందిరంలోఎంపీడీవో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, స్వయం సహాయక సంఘాల సభ్యులకు అమ్మ కమిటీల అవగాహన కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో మండలంలోని కమిటీలకు దిశా నిర్దేశం చేశారు, ఆయా కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాల సంబంధించిన పనులను అమలు చేయడం పర్యవేక్షించడం బలోపేతం చేయడం నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఇకనుండి ఈ కమిటీలే చేయడం జరుగుతుంది,

### కమిటీల ఏర్పాటు...

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పాఠశాల స్థాయిలో మహిళా ఎస్ ఎస్ జి సభ్యుల నుంచి ఏర్పాటు చేయబడతాయి గ్రామ సంస్థ (వివో) ఏరియా స్థాయి సమాఖ్యల అధ్యక్షులు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు అధ్యక్షుడిగా ఉంటారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేస్తారు ఇకపై ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలదే అని అన్నారు,

### కమిటీల పరిమితులు..

ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా గ్రామంలోని రెండు మూడు మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గర ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం ఇస్తూ కమిటీ అధ్యక్షులుగా మెంబర్ కన్వీనర్లతో కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని రెండు సంవత్సరాల పాటు పాఠశాలలోని మౌలిక వసతుల కల్పించడం అవసరమైన నిర్వహణ కమిటీకి ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించి 25 వేల వరకు కమిటీ ఆధ్వర్యంలో 50వేల ఆపైన మండల కమిటీ ఒక లక్ష ఆపైన పనులను జిల్లా కలెక్టర్ అనుమతితో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మండల స్థాయి కమిటీలో ఎంపీడీవో, మండల విద్యాధికారి, మండల సమైక్య ఏపీఎం, ఏపీవో, ఇంజనీరింగ్ విభాగాలను భాగస్వాములు చేస్తూ కమిటీ తీసుకునే నిర్ణయాలను మండల స్థాయిలో అమలుపరుస్తాయి.

### ఆదర్శ కమిటీల బాధ్యతలు..





పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల బాధ్యతలు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను ఆధారంగా స్కూల్ యూనిఫామ్ లు కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి యూనిఫాంలో కుట్టే ఆర్డర్లు ఇవ్వాలి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం తరగతి గదిలో మైనర్ మేజర్ మరమ్మత్తులు నిరూప యోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్లు నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులను అమ్మ పాఠశాలలు కమిటీల ద్వారా వచ్చే విద్యా సంవత్సరం వరకు వసతులు కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు, విధంగా నెరవేర్చాల్సి ఉంటుంది,ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, చిన్న పెద్ద మరమ్మత్తు పనులు చేపట్టడం ఇప్పటికే ఉన్న పని చేయని మరుగుదొడ్ల నిర్వహణ పునరుద్ధరణ, తరగతి గదుల విద్యుత్ కరణ పాఠశాల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ,విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానల్ ల ఏర్పాటు, పాఠశాలకు సంబంధించిన మొత్తం పనులను నిర్వహించడం, విద్యార్థులకు అవసరమయ్యే మొదలగు పనులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయాలి



మందమర్రి , ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :

మిషన్ భగీరథలో ఏమైనా సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయంగా అగ్రికల్చర్ బోర్ వేల్స్ ని వాడుకోవాలని, అలాగే పైపు లైన్ లీకేజ్ మరమ్మతు పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని మందమర్రి ఎంపీడీవో ఎన్. రాజేశ్వర్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్రాగు నీటి సరఫరా పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామ పంచాయతీ నుండి నీటి సరఫరా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని దాని ప్రకారంగా నడుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా వడ దెబ్బ తగలకుండా చర్యల నిమిత్తం ప్రతి గ్రామపంచాయతీలో టామ్ టామ్ వేయించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి భీరయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



నేరడిగొండ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరడిగొండ మండల కేంద్రంలో పార్టీ జెండాను బిజెపి పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో అవగాతనం చేశామని సబ్లె సంతోష్ సింగ్ పేర్కొన్నారు, అనంతరం మండలంలోని 35 పోలింగ్ బూత్ స్థాయి కేంద్రాలలో పార్టీ జెండాను బూత్ స్థాయి అధ్యక్షులు ఆవిష్కరించి, అక్కడే అల్పాహార బైఠక్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పార్టీ ఆవిర్భావ సందేశాలను పార్టీ క్రమశిక్షణను ప్రతి ఒక కార్యకర్త పాటించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ జాన్స్ స్పోర్ట్స్ డే వేడుకలు



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో శనివారం సాయంత్రం స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షిక క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పొన్నాల వినయ్, ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):



భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రామకృష్ణాపూర్ పట్టణంలోని 61 బూత్ అధ్య క్షులు బద్రి సతీష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్క రించడం జరిగింది. అనంతరం శక్తి కేంద్ర ఇన్చార్జిల ఆధ్వర్యంలో 58,70,71, 72,73 బూతులలో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ రామకృష్ణాపూర్ ఇంచార్జ్ రెడ్డ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ళ పోశం అధ్యక్షత వహించారు. అనంతరం కార్యకర్తలను, నాయ కులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ప్రధాని కావడం కోసం 400 పైగా ఎంపీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రతి బూత్ లలో 370 ఓట్లు వచ్చే విధంగా కష్టపడాలని,దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులైన ప్రజలు, దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ప్రతి బూత్ లో లో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఈశ్వర చారి, ఇన్చార్జ్ బంగారు వేణుగోపాల్, సీనియర్ నాయకులు ఠాకూర్ సింగ్, దండు రాజేందర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, బిజెపి పట్టణ కార్యదర్శి జిడి ప్రభాకర్ బీజేపీ నాయకులు జి రెడ్డి కళాధర్ రెడ్డి ఓరుగంటి సాయి కృష్ణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బంగారు ప్రసాద్, లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు గుండేటి శ్రీకాంత్, మామిడాల రాజయ్య, మల్లెత్తుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబనికి పరామర్శ



నేరడిగొండ ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి) :

మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన తూము రాజేందర్, ఇటీవల



రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గేడం నగేష్, విషయాన్ని తెలుసుకొని, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రాగడ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# చట్ట పరిధిలో నడుచుకుంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలి




మహబూబ్ నగర్ ఏప్రిల్ 6 ( ప్రజాజ్యోతి బ్యూరో )

గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గర్భ విచ్చిత్తి చట్టం నియమ నిబంధనలు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం లోక్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, గర్భ విచ్చిత్తి చట్టం, సిజేరియన్ ఆపరేషన్ తగ్గించడం గురించి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లందరికి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రతి హాస్పిటల్ నియమ నిబంధనలతో నడుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్వాలిఫైడ్ డాక్టర్స్, క్వాలిఫైడ్ నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్ మాత్రమే హాస్పిటల్స్ లో పనిచేయాలని, దేవిధంగా చట్ట ప్రకారం సరిపోయినంత స్థలము, వెంటిలేషన్ నీటి వసతి, టాయిలెట్స్ ఆడవారికి మగవారికి ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉండాలని అన్నారు వీటితోపాటు హాస్పిటల్లో అందించే వైద్య సేవల వివరాలు, వాటికి తీసుకునే ఫీజుల వివరాలు కచ్చితంగా బోర్డు పెట్టాలని అన్నారు. ఇలా లేనివారికి రిజిస్ట్రేషన్ చేయడం జరగదని అదే కాకుండా మొదటి శిక్షగా 20,000 జరిమానా విధించ నున్నట్లు తెలిపారు.ఇదే కాకుండా గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్ట ప్రకారం పిండం యొక్క లింగ నిర్ధారణ చేయకూడదని, అదే కాకుండా రికార్డ్స్ గాని, ఫాం ఎఫ్ గాని సరిగ్గా లేని వారికి మొదటి శిక్షగా 50వేల జరిమానా విధించడం జరుగు తుందని ఆయన తెలిపారుఇదే తప్పులు మళ్ళీ మళ్ళీ చేస్తే జరిమాణాలు పెంచడంతోపాటు హాస్పిటల్ రిజిస్ట్రేషన్, డాక్టర్ల సర్టిఫికెట్లు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో నడుచుకుంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు.జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి సంధ్యా రాణి మాట్లాడుతూగర్భ విచ్ఛిత్తి చట్టం కొన్ని సవరణలతో ఆమోదించబడిందని, మహిళల భద్రత మరియు శ్రేయస్సు వైపు ఒక అడుగు ఈ చట్టం అని, దీని ద్వారా చాలా మంది మహిళలు ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, శిక్షణా ఐ.పి.ఎస్.అధికారి చిత్త రంజన్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ కృష్ణ, ఐ.ఎం. ఏ అధ్యక్షులుడాక్టర్ రామ్మోహన్ , ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, గోవర్ధిని,ఎన్ జి. ఓ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రఫీక్, ప్రోగ్రాం అధికారులు, మాస్ మీడియా అధికారి డాక్టర్ తిరుపతిరావు, వైద్యులు పాల్గొన్నారు.

# నీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ప్రజాజ్యోతి కథనంతో కదిలిన అధికార యంత్రాంగం**

**కిష్టంపేట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన**

**సక్రమంగా త్రాగునీటి వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు**

ప్రజాజ్యోతి ఏప్రిల్ 06(చెన్నూరు)


ప్రజాజ్యోతి
06 Apr 2024 - Page 3
కిష్టంపేటలో త్రాగునీటి కష్టాలు
- గత 15 రోజులుగా త్రాగునీటి కోసం అల్లాడుతున్న జనం
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం
ప్రజాజ్యోతి ఏప్రిల్ 05(చెన్నూరు)
మండలంలోని కిష్టంపేట గ్రామంలో గత పదిహేను రోజులుగా త్రాగు నీరు లేక జనాల గొంతులు ఎండుతుంటే సంబంధిత అధికారులు నిద్రావస్థలోనే ఉంటున్నారు. మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందుబాటులో లేక బోరు నీళ్లకే పరిమితం కాగా, గత 15 రోజుల క్రితం బోరు చెడిపోవడంతో ప్రజలకు త్రాగునీటి వసతి కరువైంది. ఓ పక్క ఎండలు మండి

శనివారం రోజున ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితం అయిన 'కిష్టంపేటలో త్రాగునీటి కష్టాలు' అనే కథనం వెలువడగా, అధికార యంత్రాంగం కదిలింది. జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ కిష్టంపేట గ్రామంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించి నీటి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కిష్టంపేట గ్రామంలో పలు ప్రాంతాలకు నేటికీ మిషన్ భగీరథ నీరు అందుబాటులో లేకపోగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి సరిత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిషన్ భగీరథ నీరు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలని, చెడి పోయిన పలు బోర్లకు మరమ్మత్తులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాల నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు త్రాగునీరు భాధ్యతగా అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్ అలీ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేష్ పలువురు అధికారులు ఉన్నారు.

# నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**ఓకేకాన్పులో ముగ్గురు పిల్లలు, బ్లడ్ ఇచ్చి ప్రాణాలు కాపాడిన యువశక్తి ఫౌండేషన్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి

ప్రజా జ్యోతి ఏప్రిల్06:



నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి డెలివరీ కోసం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా ఆమెకు బి పజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు నిర్ధారించడంతో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ వెంటనే స్పందించి అమ్మిపూర్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి గారితో రక్తదానం చేయించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు .మానవసేవే మాధవసేవ తల్లి గర్భం నుంచి వచ్చేటప్పుడు ఏమి తీసుకు రాలేమో అలాగే పోయేటప్పుడు ఏమి తీనుకుపోలేము కాబట్టి జీవితంలో మనకు చేతనైన సహాయం చేద్దాం అంటూ ఒక నిండు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడిన రామ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్, రామ్ రెడ్డి, నరేష్,రాకేష్,రాజు రెడ్డి పాల్గొన్నారు.

# డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



నిర్మల్ ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)

ఈ నెల 07/04/2024 ఆదివారం రోజున మామడ మండలం కమల్ కోట్ గ్రామంలో విశ్వరత్న, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం కలదని ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు ,బహుజన నాయకులు ,హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వెంకటస్వామి అన్నారు, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జేబీ. రాజు, అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య , మిగతా రాష్ట్ర కమిటీ నాయకులు కూడా పాల్గొంటున్నారని తప్పకుండా జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు తెలియజేశారు.

## వనపర్తి పురపాలికను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

**చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పుట్టపాకల మహేష్**



వనపర్తి టౌన్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):

గత నాలుగు నెలలుగా వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠతకు నేటితో తెర పడింది. వనపర్తి పురపాలిక చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. పుర ఛైర్మన్ గా పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ గా పాకనాటి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీలో అధికారికంగా చేపట్టిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పై చేయి సాధించింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సైతం తన మద్దతును పుట్టపాకల మహేష్ కు తెలియజేశారు. దాంతో 22 మంది కౌన్సిలర్ల తో పాటు ఎమ్మెల్యే మద్దతుతో మొత్తం 23 మంది కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వనపర్తి పురపాలికలో కౌన్సిలర్లుగా ఎన్నికయ్యామే తప్ప గత ప్రభుత్వంలో ఎలాంటి గౌరవాన్ని పొందలేదని కౌన్సిలర్ పదవి కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోయిందని, అవమానాలు ఎదుర్కొని అభివృద్ధికి సహకరించమే తప్ప అడ్డుపడలేదని అలాంటి కౌన్సిలర్లను చిన్నచూపు చూసిన బీఆర్ఎస్ పార్టీ లో ఇముడ లేక నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన పుట్టపాకల మహేష్ కు వైస్ చైర్మన్గా ఎన్నికైన పాకనాటి కృష్ణలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అబద్ధపు ఆరు గ్యారంటీల కాంగ్రెస్‌కు ...
# పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి**

వనపర్తి టౌన్, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే 6 గ్యారం టీల కు చట్టబద్ధత కల్పిస్తామని బూటకపు వాగ్దానం చేశారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా మహి ళా మోర్చా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సదస్సు కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ.. నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరుతో మహిళలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలు గు నెలలు అవుతున్న ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని ఎన్నికల కోడ్ చెప్పి ప్రజలను మభ్యపెడుతు న్నారని విమర్శించారు. మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, నూతన జంటకు లక్ష తో పాటు ఒక తులం బంగారు ఒక్కరికి ఇవ్వలేదని, ప్రతి మహిళకు 2,500/-, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల ఎడ్యుకేషన్ కార్డు, 18 ఏళ్ల నిండిన విద్యార్థిని విద్యార్థులకు స్కూటీ ఇప్పిస్తా నని



మాట ఇచ్చారని, ప్రతి రైతుకూలీకి 12,500/-, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేరుతో 24 గంటలు కాదు కదా 10 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న 10 లక్షల రేషన్ కార్డు దరఖాస్తుల పరిష్కారం కాలేదని, ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని రేషన్ కార్డు లేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఉజ్వల యోజన సిలిండర్లు ప్రజలకు అందడం లేదని, ఐదు లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షలకు కేవలం పేపర్లను మాత్రమే పెంచారని రాష్ట్రం లో ఏ ఆసుపత్రిలో కూడా పది లక్షల రూపాయల వైద్యం చేయట్లేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిదులను చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. కాలేశ్వరం పై త్రిసభ్య కమిటీ అతీగతీ లేదని, ఫోన్ టాపింగ్ వ్యవహారంలో తూతూ మంత్రంగా అధికారులను బలిజేసే కుట్ర సాగుతుందని ఆరోపించారు. నాణానికి బొమ్మ బొరుసు లాగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరం, ఫోన్ టాపింగ్ పై సిబిఐ విచారణ కోరాలని సవాల్ విసురుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త నాయకుడు రాబోయే 38 రోజులు కార్య క్షేత్రంలో అహర్నిశలు శ్రమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. బూటక హామీలతో మరొక్కమారు ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు కారు కాల్చి వాత పెట్టేలా కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల సుధా రాష్ట్ర సహకోశాధికారి ఎన్ జ్యోతి రమణ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ జిల్లా నాయకురాలు రాధమ్మ సూగురు లక్ష్మి సరోజ కవిత అరుణ స్వాతి ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ అధికార ప్రతినిధి పెద్దిరాజు యు మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ యు మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఐటీ సెల్ కన్వీనర్ విజయ సాగర్ యువమోర్చా నాయకులు ఎద్దుల రాజు మండల ఉపాధ్యక్షులు వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను అన్ని మౌళిక వసతులతో చక్కగా తీర్చి దిద్దుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):



పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగ పాఠశాలలను అన్ని మౌళిక వసతులతో చక్కగా తీర్చి దిద్దుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవా ర్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ కమిటీ నిర్వర్తించాల్సిన బాధ్యతలను వివరించి చెప్పారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఉన్న పాఠశాలల్లో ఉన్న సమస్యలు గుర్తించి మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుం దన్నారు. తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఏమైనా రిపేర్లు ఉంటే చేయించడం తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచే విధంగా, బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చదువుకొనే విధంగా, పిల్లలకు నాణ్యమైన వైద్య అందే విధంగా చూడాల్సిన బాధ్యత కమిటీ పైన ఉంటుందన్నారు. ఈ అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఉప గ్రామీణా భివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, టి.ఎస్. ఐ.డి.సి కార్యనిర్వహక ఇంజనీరు పూర్ణ చందర్, మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎ పి.యం లు, వి. ఒ అధ్యక్షులు, మెప్మా సభ్యులు, సి.సి లు పాల్గొన్నారు.

# తాగు నీటి సమ స్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

**ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ మరియు కార్యదర్శి) శృతి ఓజా**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)

'జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమ స్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి ( రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ మరియు కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా వనపర్తి జిల్లాకు శృతి, ఓజా ఐ. ఎ.ఎస్ ను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో తాగు నీటి సరఫరా, సమస్యల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నాము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వ హక ఇంజనీరు ను అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్.డి.ఎఫ్. ద్వారా మిషన్ భగీ రథ కొరకు మంజూరు అయిన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవో లను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేశన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకుల పై సరైన మూతలు ఉండే విధంగా నీటి కాలుష్యం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించి ఉంచాలని, వాటితో పాటు ప్రభుత్వ బోరుబావులు మరమ్మతులు చేయించి అవసరమైనప్పుడు తాగు నీటి సమస్య వచ్చినప్పుడు నీటి సరఫరా చేసేవిధంగా చూసుకోవాలని సూచించారు. అవసరం అయితే ప్రైవేట్ వ్యక్తుల వ్యవసాయ బోరు బావులు సైతం లీజుకు మాట్లాడి సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని బోర్లు మరమ్మతులు చేయించారు వాటి ప్రస్తుత స్థితిగతులు ఎంటి అని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని



సమస్యలను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి సరిపడా తాగు నీరు, నాణ్యమైన సరఫరా చేసేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులను మండలస్థాయి ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులను గ్రామ ప్రత్యేక అధికారులు గా నియమించడం జరిగిందని, వారు క్షేత్రస్థాయిలో పర్యటించి వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ వనపర్తి జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా రెండు నెలల నుండి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా ప్రత్యేక అధికారిని కి వివరించారు. జిల్లాలో తాగునీటి సమస్యను అధిగమించడానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్.డి.ఎఫ్ పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మే నెలలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతేక అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి మిషన్ భగీరథ నీరు వస్తుందా లేక స్థానిక బోరు నీరు వస్తుందా, నాణ్యమైన నీరు సరఫరా అవుతుందా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వివరిస్తూ జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, ముందస్తు ఏర్పాట్లను వివరించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా వస్తె వెంటనే పరిష్కరించేందుకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.



## మద్దూర్ మండలాలలో సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్06:

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి, ప్రజలకు భద్రతా భరోసా కల్పించడానికి మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన చింతల్ దీన్నె, నాగంపల్లి గ్రామాలలో ఏఎస్ఐ రామచంద్రయ్య ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలచే (ఐటిబిపి)పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ రామచంద్రయ్య మాట్లాడుతూ... పార్లమెంట్ ఎలక్షన్లలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, ధన్వాడ పోలీసులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని
# నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి :

ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని, దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన 5కే రన్ కార్యక్రమానికి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రాయించిన పాట సీడీ నీ ఆవిష్కరించారు. 5 కే రన్ ర్యాలీ పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ వద్ద యూ టర్న్



తీసుకొని అంబేడ్కర్ కూడలి ద్వారా బాలుర పాఠశాల చేరుకుని ముగిసింది. 5కే రన్ ర్యాలీలో విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు ప్రాధాన్యత పై పాటలు, స్లోగన్ లు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మిబాయి, ఏ.ఒ.భాను ప్రకాష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి నుషితా, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి) :

తుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ వనపర్తి పట్టణ ఒకటో వార్డు రాయి గడ్డ వీధి కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెళ్తున్న సందర్భంగా విజయవంతం చేయాలని, లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రజా సంక్షేమం కోసం ఐదు గ్యారంటీ లను ఈ సభలో ప్రకటించనున్నారని.. పార్టీ జాతీయ అధ్య క్షుడు ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంది ,ప్రియాంక గాంధీ హాజరవుతారన్నారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ బోయ మురళి, తెలంగాణ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు, వంశమని మోహన్, ఆర్.టి కిరణ్, జెటి నరేష్, బోయ నరసింహ, మోహన్ రాజ్, యాదగిరి, సూగురు భాస్కర్, బీచుపల్లి, చుక్క చిట్టు, మహేష్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాకు రూ.25 వేల పరిహారం అందించాలి

**ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం తక్షణమే అందజేసి ఆదుకోవాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సమస్యలపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు డిసెంబర్ 9న చేస్తామని చెప్పిన రెండు లక్షల ఋణ మాఫి వెంటనే అమలు చేయాలన్నారు. వరి ధాన్యంకి క్వింటాల్ కు మద్దతు ధర మీద రూ.500 బోనస్ ఇవ్వాలని అవసరమైన ప్రతిచోటా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. తక్షణం రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకునే దాకా బిఆర్ఎస్ ఉద్యమాన్ని చేపడుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. రైతు నష్టపోతే పట్టించుకోని ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని అన్నారు. పంటలు ఎండిపోతుంటే పాలకులు మాత్రం రైతు సమస్యలను పట్టించుకోకుండా పార్టీ కార్యక్రమాల పేరుతో కాలం వృధా చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి పట్ల స్థానిక ఎమ్మెల్యేకు ఏమాత్రం అవగాహన లేదని అన్నారు. గతంలో 10 ఏళ్ల పాటు యాసంగిలో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల ద్వారా రైతు పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిల్వలు లేక రైతు పంటలన్నీ ఎండిపోతున్నాయని అందుకు ఎమ్మెల్యే అవగాహనరాహిత్యమే కారణమని ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గం మొత్తంలో పెద్ద ఎత్తున పంటలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. మఖ్తల్ పట్టణ సమీపంలో తన సొంత పొలంలోనూ మూడు ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయినట్లు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలు ఇచ్చి ఏ హామీని అమలు చేయలేకపోయారని అన్నారు. రైతుబంధు కూడా ఇప్పటికి 100 శాతం ఇవ్వలేదన్నారు. దానిమీద ఓ పాలసీ అంటూ లేదని దీంతో వ్యవసాయం కష్టంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు అమ లు చేయాలని అమలు చేసేదాకా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వెంటా డుతూనే ఉంటామన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సాగునీరు తాగు నీరుతో పాటు కరెంటు కోతలు లేకుండా చూశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల్లోనే కరెంటు కష్టాలు మోటార్ల రిపేర్లు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు మొదలయ్యాయని అన్నారు. 2014 ముందు సీన్ మళ్లీ పునర్వృతం అవుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంతా కరువు కటకల మయమేనని అన్నారు. రైతు సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతు సంక్షేమం బిఆర్ఎస్ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు .ప్రభుత్వ ఇప్పటికైనా మేల్కొని రైతు సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



**ఎమ్మెల్యే స్టిక్కర్ దుర్వినియోగం.......**ఎంతో ప్రాధాన్యత ఎమ్మెల్యే కారు స్టిక్కర్ ను ప్రస్తుత ఎమ్మెల్యే కారు స్టిక్కర్ ను వేరే వాళ్లకు ఇచ్చి స్టిక్కర్ ను దుర్వినియోగం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే స్టిక్కర్ దుర్వినియోగం పై స్పీకర్ కు ఫిర్యాదు చేస్తే ఏం జరుగుతుందో ఎమ్మెల్యేకు తెలుసా అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, మాగనూర్ పిఎసిఎస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అమరేందర్ రెడ్డి, చిన్న హన్మంతు, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రతాపరెడ్డి, జగ్గలి రాములు, మొగులప్ప, అన్వర్ హుస్సేన్, ఈశ్వర్ యాదవ్, జుట్ల శంకర్, శివారెడ్డి, వర్కూర్ మల్లారెడ్డి, మహిమూద్, పారేవుల ఆశిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

* పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తయ్యేదెప్పుడూ..
* గ్రామపంచాయతీ భవనమా లేక ఇంటి కోసం నిర్మాణం చేశారా..
* గత ఏడేళ్లుగా అసంపూర్తిగా అనే దర్శనం ఇస్తున్న వైనం
* ఇంకెప్పుడు పూర్తి చేస్తారంటూ స్థానిక ప్రజల ఆగ్రహం..

# ప్రారంభానికి నోచుకోని గ్రామపంచాయతీ భవనం

**కేసముద్రం, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలుఅని గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అంటూ నేతలు పలుమార్లు సందర్భాల్లో చేస్తున్న ప్రసంగాలు మనం వింటూనే ఉంటాం. ఎన్ని ప్రభుత్వాలు మారిన నారాయణపురం గ్రామపంచాయతీ భవనం తుది దశలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 2018 జూలై 5న ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా సుమారు 13 లక్షల వ్యయంతో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ ఏడేళ్లు కావస్తున్నా గ్రామపంచాయతీ భవనం తుది దశలో దర్శనమిస్తుందని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శలు గుపిస్తున్నారు.గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గం సభ్యులు నిర్వహించాల్సిన సమావేశాలకు భవనాలు లేక తీవ్ర ఇబ్బం



దులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఏడేళ్లు కావస్తున్న నేటికీ భవనం పూర్తిగా కాక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని స్థానిక ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీ భవనమా లేక ఇంటి కోసం నిర్మాణం చేపట్టారా అని ప్రజలు అంటున్నారు.

నాటి బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన భవనాల నిర్మాణాలను పూర్తి చేసి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిపారు. కానీ నారాయణపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ బిల్లు వచ్చిన తుది దశలో నిలిపివేశారని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నారాయణపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ఉపయోగం లోకి తేవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

## చలో తుక్కుగూడ



**కొత్తగూడ ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండలం లోని అన్ని గ్రామ పంచాయతిల నుండి తెలంగాణ జన జాతర సభ కు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో భారీగా తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ భాగాల నాయకులు, పార్టీ శ్రేణులవెళ్తున్నారు.

## స్వయంభు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చరణ్ గౌడ్



**కేసముద్రం, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి):** కేసముద్రం మండలంలోని రాళ్ళపూస పెళ్లి గ్రామంలో వెలసిన స్వయంభు వెంకటేశ్వర స్వామి జాతర చివరి వారంలో భాగంగా ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాల అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ కేసముద్రం మండల ఉపాధ్యక్షులు చింటు ,ఎన్ఎస్ యుఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్




**కేసముద్రం, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ హనీ షీ టీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశానుసారం అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంలోని సైంట్ జాన్స్ హై స్కూల్లో షీ టీం పై అవగాహన సదస్సుశనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం ఎస్సై సునంద మాట్లాడుతూ ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే మహిళలు ఒంటరిగాప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా షీ టీంను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని,ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలని సోషల్మీడియావాడుతున్నవారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని ఒకవేళ సోషల్ మీడియాలో హెరాస్మెంట్ ,సైబర్ క్రైమ్ కు గురైతే తక్షణమే షీ టీం కానీ, పోలీసులకు కానీ తక్షణమే సమాచారం తెలియపరచాలని పేర్కొన్నారు. షి టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని సోషల్ మీడియాలో కూడా షీ టీమ్ లనుసంప్రదించవచ్చని ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు 1930 మరియు ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో కానీ ఇతరులకు షేర్ చేయవద్దని ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే 8712656935 మరియు 7901142009 నెంబర్ కి ఫోన్ చేసినచో తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి ,మరియు షీ టీం ఏఎస్ఐ ఆనందం, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి , రమేష్ ,ఏ హెచ్ టి యు యూనిట్ ఉమెన్ పి సి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**తొర్రూరు, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డీ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్శస్విని రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ గడ్డపై జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల మేని పోస్ట్ ప్రకటించేందుకు తుక్కుగూడలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు తొర్రూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారతదేశ దశ - దిశ మార్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,నరేందర్ రెడ్డి, సోమిరెడ్డి,వల్లపు యాకయ్య, ఇమ్మడి శ్రీనివాస్, సతీష్,రోహిత్, పూల నాయక్, సురేందర్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**తొర్రూరు, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ):** భారతీయ జనతాపార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి,లాల్ కృష్ణ అద్వానీ గార్ల నాయకత్వంలో 1980లో ఏప్రిల్ 6 న బీజేపీ ఆవిర్భావం జరిగింది అని,అతి తక్కువ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి నేడు 14కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ ఎదిగింది అని తెలిపారు. మిత్ర పక్షాలతో కలిపి దేశవ్యాప్తంగా 25రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,303మంది పార్లమెంటు సభ్యులు,మిత్ర పక్షాలతో కలిపి 343మంది ఎంపీలతో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఒన్ సాగుతుంది అని తెలిపారు.ఇప్పటికే వరుసగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుంది తెలిపారు.దేశం ఫస్ట్ పార్టీ నెక్స్ అంటూ దేశ హితం కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు.సభ్ కా సాత్ సభ్ కా వికాస్ అనే నినాదంతో



సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్న పార్టీ బీజేపీ అని తెలిపారు.వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ కి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.అనంతరం జాతీయ పార్టీ పిలుపు మేరకు బూత్ కమిటీ సభ్యులు, అద్యక్షులు, రాష్ట్ర, జిల్లా,మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, మండలంలోని వివిధ మోర్చాల భాద్యులు అందరూ కలిసి టిఫిన్ బైఠక్ లో పాల్గొని బూత్ వారీగా సమీక్ష, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల భాద్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు కిన్నెర యాదగిరి, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, సిహెచ్.విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి, పప్పుశెట్టి సంతోష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, శ్రీనివాస్, కుమ్మరికుంట్ల శివ, హరీష్, విష్ణు వర్ధన్ చారి,రాజ్ కుమార్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి ):** మహబూబా జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది మొదటగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ మూడుసార్లు అటల్ బిహారీ వాజ్పేయి సారధ్యంలో రెండుసార్లు నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి జనరంజక పాలన సాగిస్తుంది అన్నారు ఆనాడు రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు 303 సీట్లతో కొనసాగుతుంది రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి దేశంలోని 400 సీట్లు పైకి సాధించబోతుందని అన్నారు టిఫిన్ బైఠక్ కార్యక్రమం చేయడం జరిగింది పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయినపల్లి లక్ష్మణరావు జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఫైండ్ల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ధారా హిందూ భారతి జిల్లాకార్యదర్శులుచిట్టిమల్ల శ్రీను రామడుగు వెంకటాచారి బానోత్ శ్రీను .శ్యాంసుందర్ శర్మ సయ్యద్ రేష్మ రాగుల రాజేష్ మల్లం యశ్వంత్ మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దయా హృదయుడు సమ్మిగౌడ్

* నిరుపేద వ్యక్తి శవానికి అంత్యక్రియలు
* దహన సంస్కారాలు చేయలేని స్థితిలో కుటుంబం
* ఆపన్నహస్తం ఇచ్చిన సమ్మిగౌడ్ ఫౌండేషన్

**కేసముద్రం, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదం జరిగితే పక్కన నుంచి చూసి చూడనట్లు వెళ్లే రోజులివి.. ఎదుటివారు ఇబ్బందుల్లో ఉంటే సమస్య తీర్చడం కాకుండా చూసి సంతోషించేవారే ఎక్కువ. మానవత్వం మాయమైపోతున్న రోజులివి. కాఠిన్యం, కర్కశత్వం పెచ్చుమీరుతున్న కాలమిది. కాని ఇక్కడ ఆపద ఉందంటే చాలు అరక్షణంలో వాలిపోతూ ఎందరో అభాగ్యుల పాలిట పెన్నిధిగా మారారు.. నిరుపేదలకు చేయూతగా నిలుస్తున్నారు దయా హృదయుడుచిలువేరు సమ్మిగౌడ్. శనివారం ఓ పేదింటి పెద్దాయన చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితుల్లో కుటుంబం ఉంటే.. నేనున్నానంటూ తానే ముందుండి కార్యక్రమాలు నడిపించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు సమ్మిగౌడ్. కేసముద్రం మండల కేంద్ర శివారు కేసముద్రం విలేజీలో ఎన్టీఆర్నగర్కాలనీకి చెందిన పల్లకొండ సమ్మయ్య(62) శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సమ్మయ్య భార్య చిలుకమ్మ గత రెండేళ్ల క్రితం కరోనాతో మరణించారు. సమ్మయ్య- చిలుకమ్మలకు ఇద్దరు కుమారులు వీరన్న, మహేష్లకు ఎలాంటి ఆధారం లేదు. సమ్మయ్య అంత్యక్రియలు నిర్వహించడానికి చిల్లిగవ్వలేదు. సమ్మయ్య శవాన్ని అనాథ శవంలా రోడ్డుపై వేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎన్టీఆర్నగర్కాలనీవాసులు సమ్మిగౌడ్ ఫౌండేషన్కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య సమ్మయ్య శవానికి దగ్గర ఉండి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య, గండి వీరేందర్గౌడ్, కత్తెర శాల శ్రీనివాస్, జయరాజ్, రాజ్కుమార్, మర్రి మహేందర్, ఆలకుంట రవి, మాదగాని శ్రీను, ఉపేందర్, గుప్త నాగయ్య, ఎనిమామల ప్రవీణ్, యాలకుంట ప్రశాంత్, ఎస్కే.పాషా తదతరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దుపై రాజకీయ పార్టీలు స్పష్టతనివ్వాలి..

**మరిపెడ,ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)** పాత పెన్షన్ పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలి-తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రాంతీయ,రాజకీయ పార్టీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు పై స్పష్టమైన హామీ ఇచ్చి పాత పెన్షన్ స్కీం( ఓ పి ఎస్) పునరుద్ధరణ పై మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.అన్ని రాజకీయ పార్టీలు సిపిఎస్ రద్దు-పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో



కోరారు.పాత పెన్షన్ విధానం కోసం దేశంలో ఉన్న 84 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులు తెలంగాణలో 2.30 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు సరైన విధంగా చేర్చి వారికి లబ్ధిచేకూరేలా చేసేది ఉద్యోగులే అని అన్నారు.2004 తర్వాత ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వ్యతిరేకిస్తున్న సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వాలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు 10 లక్షల కోట్ల ఉద్యోగుల ప్రభుత్వ గ్రాంట్ షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా వెళ్లాలని వివరించారు.84 లక్షల కుటుంబాలకు సామాజిక కార్పించారని పియఫ్ఆర్డీఏ చట్టం నుంచి ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు ఈ చట్టంపై నిర్ణయం తీసుకొని మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

## తుక్కు గూడ భారీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**కేసముద్రం, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తుక్కుగూడ భారీ బహిరంగ సభకు మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు కేసముద్రం మండల కేంద్రంలోని నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభకు శనివారం అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు బయలుదేరి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్, పట్టణ అధ్యక్షులు రావుల మురళి ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మాపురంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**తొర్రూరు, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో బీజేపీ 44 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన తొర్రూరు రూరల్ మండల అధ్యక్షులు కస్తూరి పులేందర్ మాట్లాడుతూ దేశం, కోసం, ధర్మం కోసం ఏర్పడిన ఏకైక జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. గత 44 సంవత్సరాలుగా ఎన్నో ఆటు పోటులను ఎదుర్కొని, నేడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించింది అని అన్నారు. ధృడమైన నాయకత్వం, అకుంఠిత దీక్ష గల కార్యకర్తల నేతృత్వంలో పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు. ఏ లక్ష్యాలను రూపొందించుకొని పార్టీ ఆవిర్భవించిందో ఆ దిశగా పయణిస్తూ ఏర్పరుచుకున్న లక్ష్యాలను సాధిస్తూ.... ఏకాత్మ మానవాత వాదంతో, అంత్యోదయ దిశగా అడుగులు వేస్తూ... ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న గౌడ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు 245,247,250 సిరిపాటి విశాల్, సిరిపాటి రాజేంద్ర, భానోత్ సురేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కుటుంబాన్ని పరామర్శ..


**మరిపెడ, ఏప్రిల్06(ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ ఆర్గనైజర్, సిఐటియు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తూము మల్లయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే, ఆయన కుటుంబాన్ని శనివారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, గ్రామ కమిటీ నాయకులు చేనబోయిన వెంకన్న , తూము మీనమ్మ, కుమారులు విజయ్, పృథ్వి చంద్రన్, బంధువులు వెంకట రాములు, వెంకయ్య, తోట వెంకట రాములు, తోటఎల్లయ్య, దేవరపు రాములు, తదితరులు ఉన్నారు.

# వ్యూహాలకు పదును!

నిడమానూరు,ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులు గెలుపు కోసం ఎప్పటికప్పుడు తమ తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. నల్లగొండ ,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల నుండి ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాలు ప్రారంభించి.. జోరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయము పాఠకులకు విధితమే. గత అసెంబ్లీ ఎన్నికలలో ఈ రెండు పార్లమెంటు నియోజకవర్గాలలో ఉన్న 12అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 11స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ ఒక్క స్థానంలో విజయం సాధించగా, బీజేపీకి ఒక్క స్థానం కూడా దక్కకపోగా, పలు నియోజకవర్గాలలో కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. కానీ పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి సమీకరణలు మారుతున్నాయి.

-ఎత్తుకు... పై ఎత్తు..

పార్లమెంటు ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించే సంకల్పంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తమ పార్టీల అధినేతలు, ముఖ్య నేతల సలహాలు సూచనలతో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రత్యేకించి నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు, సిఎం రేవంత్ రెడ్డి కి అతి సన్నిహితుడైన కుందూరు రఘువీర్ రెడ్డి, బీజెపి శానంపూడి సైదిరెడ్డి,మధ్య అటు పార్టీలు,నాయకత్వం మొదలుకొని ఇటు వ్యక్తిగతం గాను ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూపై చేయి సాధించే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ఎత్తుగడలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ బీజేపీ, బీఆర్ఎస్ పై విమర్శలు చేయడంతో పాటు..అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేల సహకారంతో విజయం సాధించేలా సిఎం రేవంత్ రెడ్డి అంతర్గతంగా ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఈ ఎన్నికలలో గెలుపు సంగతి అటు నుంచి గణనీయమైన ఓట్లు సాధించాలన్న ఆలోచనలతో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయన




ఇప్పటివరకు చెప్పుకోదగా స్థాయిలో ప్రచారాలకు శ్రీకారం చుట్టకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఈ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలను చేర్చుకుంటూ జోష్ గా ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఇప్పుడిప్పుడే రంగంలోకి దిగారు. బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, తదితర ప్రముఖులను పిలిపించి మాదిగల మద్దతును కూడగట్టుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. రోజురోజుకు మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎత్తులకు పైఎత్తులతో అడుగులు ముందుకు వేస్తున్నారు. మొత్తం పై పార్లమెంటు ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల అలా కాకుండా ఉత్కంఠ భరితంగా సాగడం ఖాయమని రాజకీయ నిపుణులు అంటున్నారు

## నాంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం వినోద్ కుమార్, స్త్రీనిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, నాంపల్లి మండల



సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర మాట్లాడుతూ, ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ .2203, కామన్ గ్రేడ్ రూ. 2183 కొనుగోలు చేయబడునన్నారు. రైతులందరు వరి ధాన్యాన్ని తూర్పాల పట్టుకొని తాలు మట్టి పెఢలు లేని ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలి అన్నారు. మధ్యవర్తుల దళారులను నమ్మొద్దు అన్నారు. వరి ధాన్యం తీసుకువచ్చిన రైతులు 1 భూమి పట్టా పాసు బుక్కు జిరాక్స్, 2 ఆధార్ కార్డు జిరాక్స్, 3 బ్యాంక్ ఎకౌంటు బుక్ జిరాక్స్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం చేస్తారన్నారు. తేమ 17% లోపు ఉండాలన్నారు. ప్రతి రైతు నుండి ఎకరాకు 32 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయబడును అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ఏం సత్యనారాయణ, పి నాగమణి, సత్తయ్య , శ్రీశైలం, కమిటీ మెంబర్స్ బిరుదొాజు యాదమ్మ, భవాని, పరాన, చంద్రకళ, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కాశయ్య, కృష్ణయ్య, రమేష్, సాగర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేస్తే పొలాలు ఎండిపోయాయి.

### బిఆర్ఎస్ ను గెలిపిస్తే చెరువులకు నీళ్లు వస్తాయి - ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

### రైతు, ప్రజా సమస్యల పై ఆర్డీవో ఆఫీస్ ఎదుట బి ఆర్ ఎస్ నిరసన దీక్ష

మిర్యాలగూడ, ఏప్రిల్ 06, ( ప్రజా జ్యోతి ): అసమర్థ కాంగ్రెస్కు ఓటు వేసిన పాపానికి పొలాలు ఎండిపోయాయని, టిఆర్ఎస్ ను గెలిపిస్తే సాగు తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని నల్లగొండ బి ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు శనివారం మిర్యాలగూడ పట్టణం లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష పేరిట పార్టీ శ్రేణులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పండిన పంటలకు మద్దతు ధర కు అదనంగా క్వింటాల్ కు 500 రూపాయలకు చెల్లించాలని, గ్రామాల్లో పంట నష్టం వివరాలను సేకరించి ఎకరాకు కనీసం 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీళ్లను విడుదల చేసి గ్రామాలలో చెరువులు, కుంటలు నింపి ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితి తాండవిస్తుందని, రాజకీయాలు పక్కనపెట్టి ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధనవత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ లలిత హాతీరాం నాయక్, మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,



అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో జి. శ్రీనివాస్ రావు కు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కో-అప్షన్ మెంబర్ మోషీన్ అలీ, ఎంపీపీ పొలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు అన్నాభిమోజు నాగార్జున చారి, నామిరెడ్డి యాదగిరి రెడ్డి,గడగొజు ఏడుకొండలు,చౌగాని బిక్షం, వీరకోటి రెడ్డి,కట్టా మల్లేష్ గౌడ్, కొండారపు బ్రదర్స్, ధీరావత్ రవి నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నాంపల్లి బీజేపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ ఏప్రిల్ 6న 1980లో ఏర్పడిన పార్టీ బీజేపి పార్టీ కోసం ఎందరో కార్యకర్తల, నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మ మానవతావాదం ,అంత్యోదయ



ఆలంబనగా...క్రమశిక్షణ , అంకుటిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై..దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై... దేశాన్ని పూర్వవైభవం తెచ్చి, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. మొదటి సారిగా కేవలం 2 ఎంపీ స్థానాల్లో విజయం సాధించిన పార్టీ నేడు 300 పైగా ఎంపీ స్థానాల్లో గెలిచి దేశంలో దాదాపు 19 రాష్ట్రంలో అధికారం సాదించుకొని దేశ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నదని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో పోగుల వెంకటరెడ్డి, చిరుమామిళ్ల గిరి, దూదిమెట్ల సత్యం, సింగారం గిరి, బీజేవైఎం అధ్యక్షులు నాంపల్లి సతీష్, వేలాద్రి, సాంభశివ, లక్ష్మయ్య,కోట మల్లేష్, లింగస్వామి, శ్రీధర్ రెడ్డి, శంకర్, శ్రీకాంత్, రాంబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన జాతర బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

నాంపల్లి,ఏప్రిల్,06(ప్రజాజ్యోతి): మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడలో తలపెట్టిన జన జాతర బహిరంగ సభకు నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, నాంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ



జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి ,పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి ,టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, శీలం జగన్మోహన్ రెడ్డి, మలిగిరెడ్డి చంద్రారెడ్డి ,నారాయణ రెడ్డి ,సీనియర్ నాయకులు నిమ్మల వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు, మరియు గ్రామ శాఖలు కాంగ్రెస్,యువ కిషోరాలు, పార్టీ కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## నేడు తుక్కగూడ కేంద్రంగా జరగనున్న జన జాతర సభను విజయవంతం చేయాలి:షేక్ రఫీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) కోదాడ,ఏప్రిల్ 06:తక్కగూడ కేంద్రంగా జరగనున్న జన జాతరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ పిలుపునిచ్చారు. కోదాడ నుంచి తుక్కగూడ సభకు బయలుదేరుతూ కోదాడలో షేక్ రఫీవిలేకరులతో మాట్లాడుతూ దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే జంగ్ సైరన్ ఊదాలని పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోడి పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పలకాలనే కృతనిశ్చయంతో ఉందని ఈరోజే లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద,అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించింది అని అన్నారు. ఈ భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటిస్తుందని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ అన్నారు.



## రసాయన రహిత్వంగ్గా కూరగాయులు సాగు

### రసాయన రహితంగా కూరగాయలు సాగు చేయవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు.

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) కోదాడ మండలం మంగళతండా లో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయన మాట్లాడారు. ఈ సందర్బంగా రోజు రోజుకు రసాయన




ఎరువులను వాడటం వలన నేలలో సారం తగ్గుతున్నదన్నారు. అలాగే చీడ పీడలు ఆశించడంతో రసాయన పురుగు మందులను ఉపయోగించడంతో మనకు మధుమేహం, రక్తపోటు, గుండె పోటు ఇంకా కాన్సర్ లాంటి జబ్బులు సోకుతున్నాయాన్నారు. కాబట్టి ఎలాంటి పెట్టుబడులు లేకుండా కూడా మనకు అందుబాటులో ఉన్న సహజ సిద్ధ పద్ధతులతో కూరగాయలు సాగుచేయవచన్నారు. నేలసారం పెరగాలంటే పశువుల పెంట, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం వాడాలని, చీడ పీడల నివారణకు వేప గింజల ద్రావణం, నీమాస్త్రం, దశపత్ర కషాయం, ఇంకా పలు రకాల ద్రావణాలను వాడి సమర్ధవంతంగా నివారించవచన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేసిన కూరగాయలకు మార్కెట్ లో అదనపు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలు, వెంకటేశ్వర్లు, సైదా పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) గ్రామాల్లో మంచినీటి ఎద్దటి లేకుండా చూడాలని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. శనివారం కోదాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. గ్రామాల్లో బోర్లు,మోటార్ లు మరమ్మతులకు గురైతే వెంటనే మరమత్తులు ొయించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ ల ద్వారా నీళ్ళ ను సప్లయ్ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు వడ దెబ్బ కు గురికాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉష్ణోగ్రత పెరగక ముందే పూర్తి చేయించాలన్నారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశాలను అన్ని శాఖల అధికారులు హాజరు




కావాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, ఎంపీడీవో రామచంద్రరావు, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ, ఏవో పాలెం రజిని, పంచాయతీరాజ్ ఏఈ రాము, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో


చింతలపాలెం ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :- అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను కల్పించాలని ఎంపీడీవో పవన్ కుమార్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వేసవి కాలం కావున ఉపాధి హామీ కూలీల కోసం ఉపాధి హామీ పథకం జరిగే వద్ద టెంటు, కూలింగ్ వాటర్, ఓఅర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కొలతల ప్రకారం పని జరిగే బాధ్యత కార్యదర్శి దేనని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పిస్తామని అన్నారు. ఉపాధి హామీ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీనియర్ మేట్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి మున్సిపాలిటీ హస్త"గతం

### మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల ఏకగ్రీవం:

తిరుమలగిరి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి మున్సిపాలిటీ హస్తగతం కాగా సూర్యాపేట ఆర్డీఓ మధుసూదన్ రావు సమక్షంలో ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ రాములును చైర్పర్సన్ గా ,ఏడవ వార్డు కౌన్సిలర్ కేసిడి. సరళలను వైస్ చైర్పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఎక్సోసియో మెంబర్గా పాల్గొని మొత్తం 15 మంది కౌన్సిలర్లకు గాను 12 మంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ల ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ పాలల్లో తిరుమలగిరి మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు నూతన పాలకవర్గం హాయంలో మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో ముందుకు సాగాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా అద్రైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు



## రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.

### ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదు.

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్న మన తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి. రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం ఆయన అన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్

## నేత్రదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు


స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం.

### ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు.

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) నేత్రదానం వలన కంటిచూపు కోల్పోయిన మరి కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఓరుగంటి. పుష్పవతి (72) అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో ఈరోజు తెల్లవారుజామున మృతి చెందింది. వెంటనే విషయం తెలుసుకున్న స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను నేత్రాలను చూపు లేని వారికి దానం చేయాలని కోరారు. వారి కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి పుష్పావతి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేత్రదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశంలో ఎంతోమందికంటి చూపు లేకుండా బాధపడుతున్నారని మరణం అనంతరం నేత్రదానం వలన కంటి చూపు కోల్పోయిన వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చనితెలిపారు. ఈ కార్యక్రమం లో నేత్రదానం ఇంచార్జ్ పైడిమర్రి. సుధాకర్, వెంపటి. వెంకటనారాయణ, ఇమ్మడి. రమేష్, దేవరశెట్టి. శంకర్, రామ్మూర్తి, గరిడేపల్లి. లక్ష్మణరావు, ఓరుగంటి. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులుహాపాల్గొన్నారు

# అబద్ధపు హామీలపై ప్రభుత్వం నడిపిస్తున్నారు

**జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే**



**బిచ్కుంద ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి):** 420అబద్ధాల పునాదుల పై కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తు న్నదని బీఆర్ఎస్ పార్టీ జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే అన్నారు.శనివారం పిట్లం స్థానిక చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒకరోజు రైతు నిరసన దీక్ష కార్యాలయంలో జరిగిన సమావే శంలో హన్మంత్ షిండే మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన అల్లకల్లోలంగా ఉందని, వ్యవసాయరంగం అస్తవ్యస్థంగా మారిందని ఆరోపించారు. కనీస అవగాహన లేకుం డా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తుందని విమర్శించారు. నీరులేక పంటలు ఎండిపో తుంటే అవకాశం ఉన్నప్పటికీ పంటలకు నీరు అందించలేకపోతున్నారని హన్మంత్ షిండే ఆరోపించారు.నీటి అవకాశం ఉన్నా ఎండిపోయే పంటలను చూసి కూడా సాగు నీరు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరా పంట కూడా ఎండి పోలేదని హన్మంత్ షిండే గుర్తు చేశారు. రైతుల రుణాలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు వేధిస్తు న్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రుణాలు చెల్లించాలని, పంటలకు నీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. రైతు బీమా, రైతు బంధు, క్వింటాల్‌కు రూ.500బోనస్ పథకాలన్నింటిని కాంగ్రెస్ అమలు చేయాలని హన్మంత్ షిండే డిమాండ్ చేశారు. లేని పక్షం లో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరింతగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం పిట్లం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్ష కార్యా క్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి భవిష్యత్తులో మరింత పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు రైతు సమన్వయ సమితి సభ్యులు మరియు ఇతర ప్రజా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :** రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని దళారుల అమ్మి మోసపోవద్దని ఐకెపి ఎపిఎం చిన్నయ్య అన్నారు . మంగళవారం రెంజల్ మండలంలోని బోర్గం, అంబేద్కర్ నగర్, రెంజల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏ గ్రేట్ ధర 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2103 రూపాయలు మద్దతులను ప్రకటించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి మండల అధ్యక్షురాలు లక్ష్మి, సమైక్య మండల సభ్యులు మాధవి, స్వరూప, సీసీలు కృష్ణ, శ్యామల, భాస్కర్, రాజయ్య శివకుమార్, సునీత, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమ్, రైతులు, మహిళా సమైక్య సభ్యురాలు, సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :** వేసవికాలంలో గ్రామాలలో త్రాగి నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలను చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. శనివారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రణాళికలను సిద్ధం చేసి ఉంచాలన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను, లీకేజీలను, బోరు మోటార్లను సిబ్బందితో పరిశీలిస్తూ సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కలీం, ఎంపీవో గౌస్ ఉద్దీన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :** సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏఎస్ఐ ప్రభాకర్ కల్పించారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఇటీవల కాలంలో విద్యార్థులు మొబైల్ వాడకం వల్ల చాలా సైబర్ నేరాలకు గురవుతున్నారని దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ లో జరుగుతున్న మోసాలను మరియు ఆకతాయిలు చేస్తున్నటువంటి వాటి యొక్క పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పి ఆర్ టి యు సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, పోలీస్ సిబ్బంది శృతి, మమత, ప్రవీణ, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన భారతీయ జనతా పార్టీ

**మోర్తాడ్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మోర్తాడ్ మండలంలో ప్రతి గ్రామాలలో పోలింగ్ అధ్యక్షుల అధ్యక్షతన జెండా ఆవిష్కరించడం జరిగింది. మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశభావాలు కలిగి సనాతన ధర్మ పునాదులపై నిర్మాణమైన అటువంటి ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన భారతీయ జనతా పార్టీ, యావత్ దేశ ప్రజలందరి మద్దతు మన్ననలు కూడగట్టుకుని అతి గొప్ప దేశభక్తి గల లీడర్లను తయారు చేస్తూ అడుగడుగునా ప్రతి గుండెలో ప్రతి మస్తిష్కంలో దేశ శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని నేడు ఇంత గొప్ప పార్టీలో పనిచేయడం చాలా సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్ ఎలేటి సాయన్న మండల అధ్యక్షులు జెడి గంగారెడ్డి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోరం ప్రకాష్ మాజీ ఎంపిటీసీ ఎంమాజీ మురళి గౌడ్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు భోగదేవేందర్ సీనియర్ నాయకులు గంగ మోహన్ వల్గొట్ శేఖర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాకేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# వంద రూపాయలకే ఓపి సేవలు..




* 50 శాతం రాయితీ తో మరెన్నో సేవకు అందించనున్నాం..
* జర్నలిస్టులకు టోపీ లు అందజేత..
* జర్నలిస్టులకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం: డాక్టర్ కవిత రెడ్డి..

విధి నిర్వహణలో ఎప్పుడు బిజీగా ఉండే జర్నలిస్టులకు ఎండ నుంచి కాపాడెందుకు నా వంతు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టమని డాక్టర్ కవిత రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరి శేఖర్ అధ్వర్యంలో డాక్టర్ కవిత రెడ్డి హెల్త్ ఫౌండేషన్ అధ్వర్యంలో టోపీ లు అందజేశారు. జర్నలిస్టు కుటుంబాల మహిళల కోసం వంద రూపాయల ఓ పి తో వైద్యం అందించడం కోసం కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎప్పుడు బిజీ గా ఉండే జర్నలిస్టుల కోసం ఎండకాలం మొదలవ్వడంతో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరిగాయని వడ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందున తన వంతుగా టోపీ లు అందజేయటం సంతోషంగా ఉందని అన్నారు. జర్నలిస్టుల కోసం ఏ అవసరం వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని అన్నారు. తమ హాస్పిటల్ లో వంద రూపాయలకే ఓపి సేవలు అందజేయటం జరుగుతుందని, జర్నలిస్టుల కుటుంబాలకు కూడా వంద రూపాయల ఓపితో సేవలు అందించనున్నామని, 50 శాతం రాయితీతో ఇన్ పేషంట్ సేవలు అందజేస్తామన్నారు. వైద్య వృత్తి పై మమకారంతో నిజామాబాదులో హాస్పిటల్స్ స్థాపించి,పేద, మధ్యతరగతి వారికి సేవలు అందించాలని ముఖ్య ఉద్దేశంతో సేవ చేస్తున్నామన్నారు. హాస్పిటల్ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు మండేమోన్ సిరిగాద ప్రసాద్, గంగాధస్, బొబ్బిలి నర్సయ్య రాజ్ కుమార్ ఇంగువ శ్రీనివాస్, జైపాల్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీనివాస్, సుదర్శన్, రతన్, రాజు,కర్క.రమేష్, సురేందర్, రాజలింగం, నర్సింలు, రవి, రవి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి



**ఏర్గట్ల ప్రజా జ్యోతి ఏప్రిల్ 6 :** మండలం లోని వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారి శివకృష్ణ (ఆర్మూర్ డి ఎల్ పి ఓ ) తాళ్లా రాంపూర్, దొంచంద గ్రామాలలో ( ఓ హెచ్ ఎస్ ఆర్ ) వాటర్ ట్యాంకులను, నీటి సరఫరా తీరును పరిశీలించి ఇండ్ల యజమానులతో మాట్లాడడం జరిగింది. అనంతరం ఎంపీడీఓ , తహసీల్దార్, ఎంపీఓ , గ్రామపంచాయతీ ప్రత్యేక అధికార్లతో మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, వేసవిలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి యూసుఫ్ ఖాన్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీ శివ చరణ్, అన్ని గ్రామాల కార్యదర్శులు. తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా భూములను తిరిగి ఇప్పించాలని ధర్నా

**బాల్కొండ, ప్రజా జ్యోతి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ అంటే ప్రభుత్వ భూములు అనేకం,బాల్కొండ కు బ్రతుకు తెరువు కోసం వచ్చిన వాళ్ళు ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసి బై సర్వే నంబర్ లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోట్ల రూపాయలు విలువ గల ప్రభుత్వ భూములు మాయం అవుతున్నాయి.

**కాలనీ వాసుల ఆందోళన - ధర్నా**



బాల్కొండ కు చెందిన భవాని నగర్ కాలనీ వాసులు శనివారం రోజున స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో దర్నా చేశారు పార్క్ కోసం ఉంచిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన భూ కబ్జా దారులు మమ్ముల్ని బెదిరిస్తూ ఉన్నారని పార్క్ భూమికి గ్రామ పంచాయతీ అనుమతులు ఇవ్వరాదని గ్రామ పంచాయితీ కార్యదర్శికి కాలనీ కి చెందిన పార్క్ స్థలం 100 గజాల కు పైగా ఖాళీ స్థలం కు ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కాలనీ వాసులైన కే.చిన్న చిన్నయ్య, టి.మహేష్, కే. గంగాధర్, కే.బాలరాజు, మహిళా మణులు కోరుచున్నారు.ఈ భూమికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాల్కొండ మండల కేంద్రం పెద్దమ్మ ఆలయం వద్ద అల్జాపుర్ రామేశ్వర్ భూమి ఉంది ఇందులో 53 ప్లాట్స్ గా విబజించి స్థానిక గ్రామ పంచాయితీ అనుమతి యెల్.పి. నెం.141/2001 ,తేది 11-04-2001 ఇదే వెంచర్ లో 10*/* భవాని నగర్ కాలనీ వాసులకు పార్క్ పేరుతో (100) గజాల కు పైగా భూమిని వదిలేశారు, ఇదే భూమి పై భూ కబ్జా దారుల కన్ను పడి దర్జాగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఇది ఇలా ఉండగా భూకబ్జాదారులు ప్రజల్ని ఆయా కుల పెద్దలలో కుమ్మక్కై భవాని నగర్ లోని ముదిరాజ్ కులం వారిని కుల బహిష్కరణ చేస్తామని బెదిరిస్తూ లక్షల్లో జరిమానా విధిస్తామని తీవ్ర ఒత్తిడి చేయడం తో ఇదే భూమి పై పెద్దమ్మ గల్లి భవాని నగర్ కు చెందిన మహిళలు అనేక మంది కలసి తేది23-04-2023 (ఆదివారం) బాల్కొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేస్తూ గ్రామ పంచాయతీ భూమిని కబ్జా చేసిన భూ కబ్జా దరునిపై తగిన చర్యలు తీసుకో వాలని కాలనీ కి చెందిన పార్క్ స్థలం 10% ఎలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కాలనీ వాసూలైన కే.చిన్న చిన్నయ్య,టి.మహేష్,కే.గంగాధర్ ,కే.బాలరాజు,మహిళా మణులు కోరుచున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పైడి



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 06** బాధిత కుటుంబాలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ పరామర్శించడం జరిగింది. మండలంలోని ముల్లంగి,అమ్రాద్,బోంకన్ పల్లి,గాలిబ్ నగర్ గ్రామాలకు చెందిన బీజేపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అన్నీ విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లతపిర్సింగ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్ అందచేత



నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ పట్టణం లోగల సాయమ్మ అనే మహిళా గతం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమయోజన పథకం లో 436 చెల్లించి ఈ పథకం లో చేరారు. ఇట్టి మహిళా గత కొద్దిరోజుల క్రింతం మరణించారు.నామినిగా వారి కుమార్తె మీనా ఉండగా ఇట్టి భీమా చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు రిజినల్ మేనేజర్ రామారావు బ్రాంచ్ మేనేజర్ లు సుధాం ఆదవ్ లు నామిని మీనా కు 200000 రెండు లక్షల రూపాయల చెక్ ను అందించారు ఇట్టి కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది నాయక్, మహేష్, మధు, మెప్మా సిబ్బంది జలజ, ఐకేపీ సిబ్బంది కుంటాశ్రీనివాస్, నరేష్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కోర్టులో నూతన చట్టాలపై అవగాహనా సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6.:**కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయ భవనం లో శనివారం నూతన చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసెక్యూషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి శనివారం కామారెడ్డి జిల్లా కోర్టు భవన సముదాయంలో సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ లకు నూతన చట్టాలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ అశోక్ శివరాం నాయక్, అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ నిమ్మ దామోదర్ రెడ్డి, కావేటి శేషు మరియు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ మరియు కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్సై లు, కోర్టు లైసనింగ్ ఆఫీసర్స్ శ్రీరాం హన్మాండ్లు, అలిమోద్దీన్ మరియు కోర్టు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## శ్రమదాన కార్యక్రమంలో యువత భాగస్వాములు కావడం అభినందనీయం

**-కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 6:** నాగన్న బావిలో పూడికతీత పనులకు శ్రమదానం చేయడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. లింగంపేట మండల కేంద్రంలోని నాగన్న బావిలో శనివారం ఉదయం మండల స్థాయి అధికారులు, ఉపాధి, ఐకెపి సిబ్బందితో కలిసి రెండు గంటల పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పూడికతీత పనులకు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. బావిలో పూడిక తీయడం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయని చెప్పారు. నాగన్న బావిని పర్యటక కేంద్రాన్ని మార్చడానికి కృషి చేస్తానని తెలిపారు. మండల స్థాయి అధికారులు, యువకులు ఉత్సాహంగా స్వచ్ఛందంగా శ్రమదానంలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సమీపంలో మొక్కలు నాటారు. ఎంపీడీవో నరేష్, తాసిల్దార్ నరేందర్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఏపీవో అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ, రెవెన్యూ అధికారులు, యువకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో నూతన కమిటీ ఎన్నిక



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6:** మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గాంధారి మండల టౌన్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగా ఈరోజు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని మండల సీనియర్ నాయకులు తూర్పు రాజు ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గణేష్, సంగని బాబా, గంగి సంతోష్, రమేష్ పటేల్, గాండ్ల లక్ష్మణ్ ఆకుల లక్ష్మణ్, బెజగం సంతు, అశోక్ రెడ్డి, వడ్ల మురళి, సంఘని బాలయ్య, బొమ్మని బాలు, ప్రవీణ్ గౌడ్, గంగి రామకృష్ణ, గౌస్, మధు, కుమ్మరి రవి, ప్రశాంత్ గౌడ్, పత్తి రమేష్, బాలరాజ్, రవి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నేడు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 06 :** కమ్మర్పల్లి మండలంలోని లలిత గార్డెన్ లో నేడు ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఉదయం 10 గంటలకు కలదు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పూర్ణానందం మాట్లాడుతూ.... ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామల తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్ లు మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ ఇట్టి సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని అన్నారు. జరగబోయే ఎంపీ ఎలక్షన్ లో బాజిరెడ్డి గోవర్ధన్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదాము అని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికులు లాగా ఎన్నికల్లో పనిచేసి మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పార్టీ ఏ ఆదేశాలిచ్చిన తూచా తప్పకుండా అమలు చేసి బాజి రెడ్డి గెలుపుకు అహర్నిశలు శ్రమించి కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎంపీపీ జడ్పిటిసి, ఎంపిటిసి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ధర్మపురి అరవింద్

**మోర్తాడ్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నిజామాబాద్ బిజెపి అభ్యర్థి మోర్తాడ్ మండలంలోని పలు గ్రామాలలో పలువురిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట దోనుపాల్ సూర్యనారాయణ, మల్లన్న గారి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పుప్పల నరేష్ తదితరులు ఉన్నారు.

## పేటలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం పెద్ద శంకరంపేటలో బిజెపి కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ కార్యాలయం వద్ద బిజెపి పార్టీ జెండాను ఎగురవేశారు.. అనంతరం మాట్లాడుతూ బిజెపితోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400కు పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుని బిజెపి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచులు.. నాయకులు. వడితే సుభాష్.. సూర్య ప్రకాష్ అశోక్ శ్రీశైలం బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ సంగమేశ్వర్.. బొగడాల కృష్ణ.. అనిల్.. ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మండల కేంద్రమైన పెద్ద శంకరం పేటలోని దుర్గమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.. ఉదయం తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా దుర్గమ్మ తల్లి సంతాన నాగేంద్రులు కేశమ్మ పాపమ్మ దేవాలయాలకు ధ్వజస్తంభం . సింహం.. అమ్మవారి పాదుకలు..ప్రతిష్ట కార్యక్రమాలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా నిర్వహించారు.. . తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు భక్తులకు ప్రవచనాలు చేశారు.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ భగవాన్ నామ స్మరణ అలవర్చుకోవాలని వారు పేర్కొన్నారు.. ఉదయం నుండి మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మాజీ ఎంపీటీసీ విగ్రా ం వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో తండ్రి రామా గౌడ్ జ్ఞాపకార్థం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్.. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మురళి పంతులు.. గ్రామ పెద్దలు దాదిగారి గంగాధర్ . కందుకూరి రవీందర్.. అన్నారం సత్యానారాయణ .. దస్వంత్ .. బండల శ్రావణ్ కుమార్ మల్లేశం.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీతారామారావు. జైహింద్ రెడ్డి.. రవివర్మ సతీష్ గౌడ్ ..వీరప్ప.. శైలేష్ పోశెట్టి అధిక సంఖ్యలో మహిళలు యువకులు ప్రజలు పాల్గొన్నారు...

## చలో తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన జాతరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల పరిధి వెంకట్రావుపేట్ గేట్ చేరుకొని అక్కడి నుండి భారీ కాన్వాయ్ తో తుక్కుగూడ తరలి వెళ్లారు ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చలో తుక్కుగూడ భారీగా నాయకులు కార్యకర్తలతో జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దూసుకుపోతుందన్నారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రఘు నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,సయ్యద్ పాషా ,చార్ల శ్రీనివాస్ గౌడ్ ,రాములు, పాం శేఖర్ ,నర్సింలు,ఆంజగౌడ్,వీరగౌడ్ ,కిరణ్ గౌడ్ ,ప్రభాకర్ చారి,శ్రీనివాస్ గౌడ్, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏపీఎం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6** మండల పరిధిలోని ముర్తాజ్ పల్లి వెంకట్రావుపేట్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఏపిఎం సంగమేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దకే తీసుకురావాలని గ్రామంలో మహిళా సంఘాలు ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీలు నాగరాజు రమేష్ ప్రకాష్ గ్రామ మహిళ అధ్యక్షులు రైతులు తదితరులు ఉన్నారు



### ప్రభుత్వం ఏర్పాటు చేసిన

# కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 6:** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు . శనివారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దాంట్లో ఈరోజు వరకు 75% కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని సోమవారం నాటికి పూర్తిస్థాయిలో కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు ఆరుగాలు కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దుర్గ గౌడ్ ,నర్సాపూర్ క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్టర్ శంకర్ నాయక్ ,ఏడీఏ పుణ్యవతి, ఎంపీడీవో శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న ఏవో దివ్య, సెక్రటరీ ప్రసాద్ రైతులు యాదుల్.

# ప్రధాని మోడీకి గిఫ్ట్‌గా మెదక్ సిటు



* రఘు నందన్ రావును భారీ మెజార్టీ తో గెలిపిద్దాం

* జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పిలుపు

**మెదక్ ప్రజాజ్యోతి :** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవ నేని రఘు నందన్ రావును మే 13 న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తో గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇస్తామని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రం లో అధ్యక్షుని స్వగృహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఏప్రిల్ ఆరవ తేదీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం. 1980 ఏప్రిల్ 6వ తేదీన అటల్ బిహారీ వాజ్ పెయి సారథ్యంలో బిజెపి పార్టీ ప్రారంభించారు ,పార్టీ ప్రారంభించి నేటికీ 44 సంవత్సరాలు పూర్తి కావస్తుంది,ఎలక్షన్ కోడ్ ఉన్నందువలన ఎవరి ఇంటి వద్ద వారు బిజెపి జెండాను ఎగరవేయాలని పార్టీ సూచనల మేరకు తన గృహం వద్ద కుటుంబ సమేతంగా బీజేపీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జెండాను ఎగరవేసి పార్టీ శ్రేణులతో మిఠాయిలను పంచుకొని ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.అనంతరం జాతీయ పార్టీ,రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఎవరి పోలింగ్ స్టేషన్ పరిధిలో వారు టిఫిన్ బయటక్ చేయాలని సూచించిన మేరకు అధ్యక్షుడు బూతు నంబర్ 157 పిల్లి కోటల పోలింగ్ స్టేషన్ పరిధిలో బూతు అధ్యక్షుడు చిరంజీవి అధ్యక్షతన జరిగిన టిఫిన్ బయటకు లో పాల్గొని బూతు కార్యకర్తలను కలిసి పోలింగ్ బూత్ లో ఏ విధంగా పని చేయాలో వివరించారు.కార్యకర్తలకు వివిధ బాధ్యతలు అప్పగించరు.అదేవిధంగా పన్నా ప్రముఖులను కూడా వేసుకున్నారు.సందర్భంగా బూత్ నంబర్ 157 లో భారీ మెజార్టీని కమలం గుర్తుకు ఓటు వేయించి గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.మెదక్ జిల్లా కార్యాలయం వద్ద ఎగరవేసిన జెండా కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్,ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్,జిల్లా సహకోశాధికారి నాగరాజు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్, పట్టణ సీనియర్ నాయకులు లోకేష్, శివ, రాహుల్, రాజు, మధు, రమేష్, సంగీత, విఠలేశ్వర్, మొదలగు వారు పాల్గొన్నారు.పిల్లి కోటలో బూత్ నంబర్ 157 బూత్ సమావేశంలో బూత్ అధ్యక్షుడు చిరంజీవి సీనియర్ నాయకులు నాచారం చంద్రశేఖర్ రఘు,మోహన్, కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

* బీజేపీలో చేరిన మొగుడంపల్లి జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి

* బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం

* కాంగ్రెస్ ది ప్రజావ్యతిరేక పాలన



**జహీరాబాద్, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** మొగుడంపల్లి మండలం జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసి ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. మొగుడం పల్లి సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ తో కలసి జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి బిజెపిలో చేరారు. దీంతో మొగుడంపల్లిలో బి ఆర్ ఎస్ కు భారీ షాక్ తగిలింది. శనివారం హైదరాబాద్ లో బీజేపీ నాయకులు ఉమా కాంత్ పాటిల్ , గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు. బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. దేశంలో మోడీ వేవ్ నడుస్తుందని, మూడోసారి ప్రధానిగా మోడీ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అవలంభిస్తోందని, దేశంలో, తెలంగాణ లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసి మోడీకి బహుమతిగా ఇద్దామని తెలిపారు.జహీరాబాద్ లో బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జగదీశ్వర్ పటేల్, తదితరులు ఉన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించండి సిపిఎంని గెలిపించండి



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**కొమురవెల్లి,ఏప్రిల్ 6.(ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో కులాల మధ్య మతాల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి గెలవాలని ప్రయత్నం చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు ఈరోజు కొమరవెల్లి మండలం రామ్ సాగర్ గ్రామంలో రామ్ సాగర్ తాజా మాజీ సర్పంచ్ తాడు రీ రవీందర్ అధ్యక్షతన జరిగిన గ్రామ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలు కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ ప్రజలపై భారాల మోపుతూ దేశ సమైక్యత సమగ్రతను దెబ్బతీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి గెలిస్తే ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తున్నారని అన్నారు దేశంలో ప్రభుత్వ రంగం కాపాడాలంటే బిజెపిని ఓడించాలని తెలియజేశారు బిజెపి అధికారం చేపట్టిన ఈ 10 సంవత్సరాలు కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడుల గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలు కొనే పరిస్థితి లేదని దేశంలో రోజురోజుకు ఆకలి దరిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులవుతున్నారని ఇది ఎట్లా కరెక్టే అని ప్రశ్నించారు బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేసి కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు ఇలాంటి పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఓడించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ అరుణ్ కుమార్ నాయకులు తాడూరు మల్లేశం నీల బిక్షపతి తాడూరు నరేష్ దాసరి మహేష్ చింతల శ్రీనివాస్ తాడూరు భరత్ కుమార్ శోభ కిష్టవ రాజు విక్రమ్ చంద్రకళ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ 44వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి జండా ఆవిష్కరించారు.అనంతరం టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గొని రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో ఎలా ప్రచారం చేయాలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రధాని మోడీ సారథ్యంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ సీటు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్,ఉపేందర్ రావు,కానుగంటి శ్రీనివాస్, తొడుపునూరి వెంకటేశం,బైరి శంకర్,కృష్ణ,తాటికొండ శ్రీనివాస్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కొల్చారం ప్రజా జ్యోతి ఏప్రిల్ 6** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన జాతరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారం తో పాటు అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొల్చారం బస్టాండ్ కు చేరుకొని అక్కడి నుండి భారీ కాన్వాయ్ తో తుక్కుగూడ తరలి వెళ్లారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చలో తుక్కుగూడ కు భారీగా నాయకులు కార్యకర్తలతో తరలి వెళుతున్నట్టు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల అమలు తో పాటు ప్రజల సమస్య లు పరిష్కరిస్తూ ప్రజాపాలన రాష్ట్రం లో దూసుకుపోతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్,మండల ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,గొండ కృష్ణ, కిష్టయ్య, కుమార్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, వెంకటేశం, ప్రశాంత్,మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్బవా దినోత్సవం



**జహీరాబాద్, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** శనివారం న్యాల్ కల్ మండలంలోని వివిధ గ్రామం లో భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్బవా దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ న్యాల్ కల్ మండలం అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో న్యాల్ కల్ మండలం లోని గంగ్వార్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ ఆవిర్భావము చేసి ఇప్పటికి 44 సంవత్సరం పూర్తి చేసుకుంది ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు తీసుకోని వచ్చారు ఆర్టికల్ 370 త్రిబుల్ తలాక్ అయోధ్యలో బాల రాముడు ప్రస్థాపన ఇంక అనేక కార్యక్రమలు చేసే లక్ష్యంతో ముందు పోవడం జరుగుతుంది. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కి అత్యధిక మెజారిటీ తో గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మల్లేష్, రాహుల్, పలింకార్, శ్రీకాంత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, కిషన్ మోర్చా మండలం అధ్యక్షులు కాశినాథ్, నాయకులు ఓనం రెడ్డి, పూర్మా శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, సిద్ద రెడ్డి, నర్సింహా, దత్తు, ఉప్పరి మల్లేష్, జనార్ధన్ రెడ్డి, ప్రభు, భీమ్ యాదవ్, గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## భాజపా 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**ఝరాసంగం, ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )** భారతీయ జనత పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించు కొని శనివారం జహీరాబాద్ నియోజక వర్గ పరిధిలోని ఝరాసంగం మండల కేంద్రం ఆటో స్టాండ్ వద్ద పార్టీ ఝరాసంగం అధ్యక్షులు బంటు విశ్వనాథ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ పార్టీ జెండా ను ఎగరవేసి అనంతరం మాట్లాడుతు దేశం సుబిక్షంగా శాంతి సమరస్యం ఉండాలంటే నరేంద్ర మోడీ భాజపా ను గెలిపించి ముచ్చటగా మూడోసారి మోడీ ని ప్రధాని చేయాల్సిన అవశక్యత ఉందని అందుకు మన మందరం బీజేపీ ని గెలిపించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అనిత పాటిల్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు పడమటి శ్రీనివాస్, యాదవ రెడ్డి, రవి కుమార్ కులకర్ణి,కార్యదర్శి అశోక్, యువ మోర్చా మండల అధ్యక్షులు వినోద్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బానోత్ గణేష్, మంజుల, బూత్ అధ్యక్షులు రోహిత్, దిగంబర్, వెంకట్, రవీందర్, శ్రీకాంత్, శివరాజ్, భాగ్యరాం, పుండరికం, రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, యదుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.7.47 లక్షలు

**జగదేవపూర్, ఏప్రిల్6(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం లెక్కించారు. భక్తులు వివిధ కనుకల రూపంలో అమ్మవారికి హుండీలో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి 50 రోజులకు గాను రూ. 7.47 లక్షలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఆలయ ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు.

## రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి, ఏప్రిల్ 06 : (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. రైతులకు మద్దతుగా శనివారం పరిగి పట్టణ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ మాట్లాడుతూ క్వింటల్ వరి కొనుగోలు పై 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో రైతులను నమ్మించి ఇప్పటి వరకు ఒక్క రూపాయి బోనస్ కూడా ఇవ్వక పోవడంతో పాటు రైతాంగానికి రైతు బంధు కూడా ఇవ్వని పరిస్థితి ప్రస్తుత





ప్రభుత్వంలో నెలకొని వుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఢిల్లీలో తెలంగాణ గొంతుకగా పార్లమెంట్ లో మన సత్తా వినిపించెలా చేసి కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దోమ జడ్పిటిసి కే. నాగిరెడ్డి పరిగి ఎంపీపీ అరవింద్ రావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏ. సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ రవికుమార్, బొంబాయి నాగేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు రైతు నాయకులు, రైతులు , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

పరిగి, ఏప్రిల్ 06 : (ప్రజా జ్యోతి)

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పరిగి పట్టణంలో శనివారం బీజేపీ పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ మారుతి కిరణ్ వారి ఇంటిపై పార్టీ జెండాను ఎగరేసి, పార్టీ వ్యవస్థాపక నాయకులకు బిజెపి పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ, కేంద్ర టెలికాం



అడ్వైజరి కమిటీ సభ్యులు హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, పరిగి టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, జిల్లా బిజెవైయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్,, బిజెపి నాయకులు వెంకటయ్య, నరసింహ, నారాయణ, ప్రవీణ్ కుమార్, ప్రకాష్ , శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రీయ కళామంచ్ సింగిడి - 2024, పోస్టర్ ఆవిష్కరణ

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) రాష్ట్రీయ కళామంచ్ - సింగిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ...

పరిగి, ఏప్రిల్ 06 : (ప్రజా జ్యోతి)

రాష్ట్రీయ కళామంచ్ “సింగిడి”– 2024 పేరుతో నిర్వహించనున్న విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20,21 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళని ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ “సింగిడి”– 2024 పేరుతో విద్యార్థుల ముందుకు



తీసుక రావడం జరుగుతుంది. విద్యార్థి కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతూ రాష్ట్రీయ కళామంచ్ “సింగిడి” –2024 పోస్టర్ శనివారం ఏబీవీపీ పరిగి అద్వారయంలో పల్లవి డిగ్రీ ‘ప్రభుత్వ డిగ్రీ కోల్లెజ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో వాల్ పోస్టర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, రవి,ప్రవీణ్, మల్లేష్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

### బి ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూర్ డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:–

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహం లభించిన ఘటన తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ సంతోష్ కుమార్,ఎస్సై కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా కోస్గి మండలం ముశ్రిఫ్పల్ గ్రామానికి చెందిన హనుమంతుతో మృతురాలు తిరుపతమ్మకు వివాహం జరగగా మృతురాలికి పిల్లలు పుట్టకపోవడంతో పది సంవత్సరాల క్రితం భర్త నుంచి విడిపోయిందని చెప్పారు. అప్పటినుండి పుట్టిన ఊరు కోస్గి మండలం గుండుమల్ల గ్రామంలో మృతురాలు తిరుపతమ్మ ఉంటుందన్నారు . రెండు నెలల క్రితం తాండూర్ పట్టణం సాయిపూర్ లోనీ మృతురాలి అక్క సుజాత ఇంట్లో ఉంటూ ఇండ్లలో పనులు చేస్తూ జీవనం సాగిస్తుందని పోలీస్ లు చెప్పారు. రోజు మాదిరిగానే శుక్రవారం రోజు ఇంట్లో నుంచి పనికి వెళ్లి వస్తానని వెళ్లిన మృతురాలు తిరుపతమ్మ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శనివారం రోజు తాండూర్ పట్టణంలోని బీసీ స్మశాన వాటికలో ఒక గుర్తు తెలియని మహిళ శవం పడి ఉన్నదన్న సమాచారం రావడంతో అక్కడికి వెళ్లిన పోలీస్ లు మృతదేహాన్ని పరిశీలించి శవాన్ని తాండూర్ జిల్లా ఆసుపత్రిలోని మార్చురికి తరలించినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. సాయిపూర్ లో ఉంటున్న మృతురాలి అక్క సుజాతఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## మైనర్ బాలిక పై ఆటో డ్రైవర్ అత్యాచారం


### -కేసు నమోదు చేసిన కరణ్ కోట్ పోలీసులు

### -వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:–

నమ్మించి మోసం చేసి ఓ మైనర్ బాలికను అత్యాచారం చేసిన ఘటన శనివారం రోజు వెలుగులోకి వచ్చింది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం ఐనెల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక ఇదివరకు జరిగిన పదవ తరగతి పరీక్షలు రాసింది . పరీక్ష కేంద్రానికి సమయానికి వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బూడిద అబ్రెష్ తండ్రి రామచంద్రప్ప వయస్సు 31 సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్ ఆటో నెంబర్ టిఎస్ 06 యుడి 5564 నెంబర్ గల ఆటోలో పరీక్ష కేంద్రానికి వెళ్లి వచ్చింది. అదే అలుసుగా తీసుకున్న ఆటో డ్రైవర్ బాలిక తన స్నేహితులతో కలిసి ఏప్రిల్ 4న తాండూర్ పట్టణంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైంది. వివాహ వేడుకకు వెళ్తున్న బాలికను వెంబడించిన ఆటో డ్రైవర్ బాలికకు మాయమాటలు చెప్పి ఇంటి వద్ద వదిలిపెడతానంటూ గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్సై వివరించారు. ఇట్టి విషయం బాలిక తల్లిదండ్రులకు చెప్తుందేమోనని తాండూరు రైల్వే స్టేషన్ లో ఓ రైల్ ఎక్కించి ఆటో డ్రైవర్ పారారైనట్లు చెప్పారు. బాలిక ఇచ్చిన సమాచారం





మేరకు బాలిక తల్లిదండ్రులు కరణ్ కోట్ ఎస్సై విటఠల్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో సీరియస్గా తీసుకున్న ఎస్ఐ నిందితుడితో పాటు ఆటోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ హామీలు నీటి మూటలు

### రైతన్నలను కష్టాలకడిలో నెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతుకు అండ బీఆర్ఎస్ మాత్రమే

### వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్

యాలాల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ హామీలు నీటి మూటలని ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే తేట తెల్లమైందని వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన రైతు దీక్ష కార్యక్రమంలో భాగంగా యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన రైతు దీక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే నిలిచిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులను నిండా ముంచిందన్నారు. ఓవైపు కాంగ్రెస్ మరోవైపు బిజెపి రెండు కూడా రైతు వ్యతిరేక పార్టీలున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పి ఓటు ద్వారా తెలంగాణ ప్రజల గుండెచప్పుడును బీఆర్ఎస్ ప్రతినిధుల ద్వారా పార్లమెంటులో నినదింపజేయాలన్నారు. ఇక్కడ గుంపు మేస్త్రి గా రేవంత్ రెడ్డి అక్కడ తాపీ మేస్త్రి గా మోడీ నిలిచారన్నారు. రాముడు కొందరి వాడు కాదని



అందరివాడన్నారు. తెలంగాణ ప్రజలందరూ ఏకం కావలసిన సమయం నేడు వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ కాంగ్రెస్కు కాంగ్రెస్ పార్టీ బిజెపికి అంతర్గతంగా సపోర్ట్ చేసిన విషయం నిజము కాదా అని ఈ వేదికగా బిజెపి, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలతో అన్నదాత నడ్డి విరుస్తుంది

### - వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలతో అన్నదాత నడ్డి విరుస్తుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ లోని ఆర్డిఒ కార్యాలయం వద్ద రైతు దీక్షా నిర్వహించారు. రైతు దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులాం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళ్లు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి



ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీని అని మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయకుమార్, టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధారూర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)

ఆదివారం ఉదయం 9:30 గంటల నుండి 11:30గంటల వరకు 33కేవి లైన్ మరమ్మత్తుల



కారణంగా మండల పరిధిలోని నాగారం నాగసముందర్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయము ఉంటుందని ప్రజలు అందరూ సహకరించాలని మండల ఏఈ వేణుగోపాల్ రెడ్డి కోరారు.

## జన జాతరను జయప్రదం చేద్దాం

- జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో... ప్రజల మేనిఫెస్టో
- ప్రజారాజ్యం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం
- వికారాబాద్ జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా

యాలాల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి



జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల తో పాటు భారీ బహిరంగ సభను విజయవంతం చేయబోతున్నామని వికారాబాద్ జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు, యాలాల మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ బాబా అన్నారు. ప్రజాహితమే పరమావధిగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయ డంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల బరిలో అదే స్థాయిలో విజయ దుందుభి మోగించడానికి రూపొందించిన జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా తుక్కుగూడ లో ఏర్పాటు చేసిన జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా ఈ యాలాల యావత్ కాంగ్రెస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో బయలుదేరాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుందన్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ లో పాల్గొని యాలాల మండల శక్తిని చాటబోతున్నామన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి తుక్కుగూడ బహిరంగ సభకు బయలుదేరారు.

## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

### - రంగారెడ్డి వికారాబాద్ కలెక్టర్లు శశాంక,నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):

శనివారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంక, వికారాబాద్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ లతో కలిసి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ పై ఎఆర్ఓలు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో రీ పోలింగ్ కు ఆస్కారం లేకుండా నిర్వహించాలని ఏఆర్ఓలను, నోడల్ అధికారులను ఆదేశించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం కింద చేవెళ్ల, రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి,పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్లు వస్తాయని తెలిపారు. 7 నియోజక వర్గాలలో 29 లక్షల 19 వేల 465 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. 2 వేల 824 పోలింగ్ కేంద్రాలు, 53 సహాయక పోలింగ్ కేంద్రాలు మొత్తం 2 వేల 877 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించి పీవోలకు ఏపీవోలకు ఈనెల ఒకటి, రెండు తేదీలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్లకు మొదటి




ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 అందజేసి వారు ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉన్న దగ్గరే రిసెప్షన్ సెంటర్ కూడా ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం చేవెళ్ల లోని బండారి శ్రీనివాస్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ నందు ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ వద్ద స్ట్రాంగ్ రూమ్స్ కూడా ఉంటాయని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బారికేడ్లు, సివిల్ పనులు, కావలసిన వసతులు ఏర్పాటు చేసుకోవాలని ఏఆర్ఓలకు సూచించారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు, అత్యవసర విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 డి అందజేసి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో %ఖీూ, ూూ% టీములు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి నగదు, మద్యం పంపిణీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఎఆర్ఓ లు జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్ త్రాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్తు సరఫరా, ట్యూబ్ లైట్లు ఉండేలా చూసుకోవాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన విధంగానే రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. ఫామ్ –7,8లను పెండింగ్లో పెట్టకుండా డిస్పోస్ చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.సి టీములను పర్యవేక్షించాలన్నారు.పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణలో పోలింగ్ నిబంధనలు, మాక్ పోల్ నిర్వహించే విధానం, పోలింగ్ రోజు నిర్వర్తించవలసిన విధులపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించాలని ఏఆర్ఓలను ఆదేశించారు. పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, పోలీస్ సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఆర్.ఓలు సాయిరామ్, సూరజ్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రైతు దీక్ష కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని మాట్లాడారు.పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులకు తక్షణమే రుణమాఫీ చేసి వెంటనే వారికి బోనస్ చెల్లించాలన్నారు.కాంగ్రెస్ అధికారంలో కీ రాగానే ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చినా హామీలను తుంగలో తొక్కి మర్చిపోయి. రైతుల ప్రభుత్వం అని మాయమాటలు చెప్పుకుంటూ



నీళ్లు ఉన్న వదలకుండా పంటలు ఏండకొట్టి కరెంట్ ఉన్న ఇవ్వకుండా. కుంటి సాకులు చెపుతు 209 మంది రైతులు చనిపోయిన పరమర్శించకుండా మాది రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ.. సిగ్గులేకుండా ఐపి ఎల్ మ్యాచు నవ్వుకుంటూ చూస్తివని ముఖ్యమంత్రిని ఎద్దేవా చేశారు. రైతుల ఉసురు ఊరికే పోదు.ఇప్పుడు మల్ల ఒక నాటకం మొదలు పెట్టి.మళ్ళీ మేనిఫెస్ట్ పెట్టి మల్ల రైతులను మోసం చేయాలనీ చూస్తున్నారు కానీ రైతులందరికి మీ మోసపు ముసుగు తెలిసిపోయిందన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు రైతులు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయి రెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఆకుల రాజారెడ్డి సంజీవ్ శ్రీనివాస్ గౌడ్ లతోపాటు ఆయా గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శనివారం భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు .రామగుండం కార్పొరేషన్ జనగామ లో జరిగిన కార్యక్రమానికి



భారతీయ జనతా ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951లో జన సంగ్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ స్థాపించిన రాజకీయ పార్టీ 1980లో భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందినట్లు చెప్పారు.మొదటి జాతీయ అధ్యక్షుడిగా అటల్ బీహార్ వాజ్ పాయ్ సుపరిపాలను అందించినట్లు గుర్తు చేశారు.రాబోయే పార్లమెంటు ఎలక్షన్ లో కూడా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈ దేశంలో నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రి చేయడంలో రాష్ట్ర ప్రజలందరూ పాలుపంచుకోవాలని కోరారు.64 అధ్యక్షులు ఇరుగురాల శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ 64 బూతు అధ్యక్షులు బీమా సుధీర్ 67 బూతు అధ్యక్షులు గుండబోయిన సతీష్ పుల్లూరి మహేందర్ గుండబోయిన పృథ్వీరాజ్ ,గుండబోయిన పైడిత రాజ్, చిలకల రాజకుమార్, జనగామ బానేష్ ,రుద్రపట్ల నిఖిల్ ,సొక్కుల తిరుపతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు

మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సార్

జమ్మికుంట,ఏప్రిల్06( ప్రజా జ్యోతి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్న



ఫిర్యాదుతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమంగా వేసిన షెడ్ ను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం, నిర్మాణం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఎవరు ఆక్రమించుకున్న ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో ఆన్ లైన్ లో టీఎస్ బిపాస్ లో అనుమతి అప్లై చేసి వారం రోజుల వ్యవధిలోనే పర్మిషన్ పొందగలరన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ధర్నా రైతులపై ప్రేమతోనా తమ ఉనికిని కాపాడుకోవడానికా?

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలపతి రెడ్డి , అల్లూరి మహేందర్ రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : బి ఆర్ఎస్ నాయకులు చేస్తున్న ధర్నా రైతులపై ప్రేమతోనా లేక ఉనికిని కాపాడుకోవడానికేనా అని మెట్ ప ల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి లు పేర్కొన్నారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కోరుట్ల ఎమ్మెల్యే చేస్తున్న దీక్ష రైతులపై ప్రేమతోనా లేదా తన ఉనికిని కాపాడు కోవడానిక అని రైతులకు అనుమానం వస్తుందన్నారు.

ఎందుకంటే రైతులపై ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతు ధాన్యం అమ్ముకునే సమయంలో క్వింటాలకు 10 నుంచి 15 కిలోలు వద్దు కట్ చేస్తే సప్పుడు చేయని ఆనాటి ఎమ్మెల్యే,ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే నేడు రైతులు వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఎక్కడ వరి పొలాలు ఎండిపోయాయి గత ఆరు నెలల నుండి వర్ష బావ పరిస్థితులతో రైతులు అల్లాడుతుంటే ఉన్న ఎస్సారెస్పీ వాటర్ ను ఒక క్రమ పద్ధతులో ఇస్తూ ఏప్రిల్ 4 వరకు వాటర్ ఇవ్వడం జరిగింది. కానీ నేడు ఎస్సారెస్పీలో



కేవలం 12 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని, అయినా గాని రైతులు ఇక్కడ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీను, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,లు అధికారులతో మాట్లాడి నీళ్లు ఇప్పించడం జరిగింది. అదేవిధంగా రైతులపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్యే రుణమాఫీ అంటున్నడని ప్రభుత్వం వచ్చి 100 రోజులు కాలేదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పోతుంది. కచ్చితంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తదన్నారు. అదేవిధంగా రైతులకు వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి 500 ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అదేవిధంగా కరెంటు కోతలు అంటున్నారని ఎక్కడ కరెంటు పోయిందన్నారు. కరెంటు లేక ఏ ఒక్క రైతు పంట ఎండిపోయిన ఇప్పటికే రైతులు రోడ్డు మీదికి ఎక్కి గగోలు పెడుదురు.
మీరు మీ నాయకత్వాన్ని కాపాడుకోవడానికి చేస్తున్నారే తప్ప రైతులపై ప్రేమతో కాదని ఈ సందర్భంగా వారు పేరుకున్నారు. ఈ సమావేశంలో కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ నరేష్ రెడ్డి, ఎంపిటిసి గూగుల్ సురేష్, గౌడ్ మాజీ సర్పంచ్ నల్లబాబురెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రెడ్డి బొల్లం రఘు, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాధర్, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# ఖనిలో బిఆర్ఎస్ రైతు నిరసన దీక్ష

### ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి


గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో అరిగోస పడుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హై కమాండ్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ప్రధాన చౌరస్తాలోని కార్యాలయంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. సందర్భంగా చందర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో రైతు కంటి నిండా నిద్రపోయేవాడని.. రాష్ట్రంలో ధాన్య రాసులు, జలసిరులు విలసిల్లాయని అన్నారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి కష్టాలు,ఇబ్బందులు లేకుండా కెసిఆర్ పాలన కొనసాగించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పంట పొలాలు, ఇంకిన బోరుబావులతో రాష్ట్ర రైతాంగం దిగ్గుతోచని స్థితిలో ఉందని కోరుకంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక, నాణ్యమైనా కరెంటు లేకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలు ఉద్యమ బాటలో పాల్గొంటున్నారని అన్నారు. పచ్చి అబద్ధాలతో మోసాలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలను అంచనా వేసి రైతులకు రూ.25వేల నష్టపరిహారం అందజేయాలని, ప్రకటించిన రూ.500 బోనస్ను ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపితే.. కాంగ్రెస్ ప్రభుత్వం చీకటిమయం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి టిఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి స్వామి, కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు,



కార్పొరేటర్లు పెంట రాజేష్, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ముధం శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, జంగంపల్లి సరోజన, అయిత శివకుమార్, ఎన్వి. రమణ రెడ్డి, బాదే అంజలి, అంతర్గం జడ్పిటిసి ఆముల నారాయణ, మట్ట లక్ష్మి, నాయకులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, పిల్లి రమేష్, జేవిరాజు, మెతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిలి, కాల్వ శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం

ముస్తాబాద్ ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పక్ష నేతగా వడగండ్ల వానతో పంటలు



నష్ట పోయిన రైతులను పరామర్శించడానికి వచ్చిన కెసిఆర్ మాట్లాడే మాటలను చూస్తే ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి,వరంగల్ లో రైతుల మీద లాఠి ఛార్జ్ చేపించి,వడగళ్ల వాన వల్ల రైతులు పంట నష్టపోతే వారికి నష్ట పరిహారం ఇవ్వలేని కెసిఆర్ ఇప్పుడు రైతుల మీదా కపట ప్రేమ తో మాట్లాడుతున్నాడు అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పుడు 1600 కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ ఇస్తే ఇప్పుడు తెలంగాణ ను అప్పుల పాలు చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం గురించి ప్రజలకు తెలియాలి అని ప్రతిపక్ష నాయకులను రమ్మంటే మొకం చాటేసారన్నారు.ఇప్పుడు రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్న తండ్రీ కొడుకు,అల్లుడు అర్థం లేకుండా మాట్లాడుతున్నారు.ఇలా ఇష్టానుసారంగా మీరు మాట్లాడితే ఇక నుండి ఊరుకోమని,కాంగ్రెస్ పార్టీ మాకు నేర్పిన సభ్యత అడ్డు వస్తుంది అన్నారు.కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని అర్థం లేని మాటలు తండ్రి, కొడుకు,అల్లుడు మాట్లాడుతున్నారు అన్నారు. ఎన్నికలు రాక ముందే,మా కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందె కాళేశ్వరంలో నీటిని కిందికి వదిలారు లేకుంటే డ్యాం పోతుంది అని అలా చేశారు.మీరు గతంలో చెప్పిన పది వేలు ఇస్తా అని ఇచ్చినవా ఇప్పుడేమో రైతుల కోసం మాట్లాడుతున్నావు అని మండిపడ్డారు.రైతులకు ఉచిత కరెంటు ఇచ్చాం,అది కాంగ్రెస్ వల్లనే అయ్యింది.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమిలు అన్ని నేరవెస్తుంటే నీకు ఒక్క సీటు రావటం లేదు అని తెలిసి ఇప్పుడు అసభ్యతగ మాట్లాడుతున్నావ్ మేము మాట్లాడవచ్చు అరేయ్ మీరు వున్నప్పుడు ఏమి చేసినారు అని అడగవచ్చు కానీ సభ్యత కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్,మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య,పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు, సీనియర్ నాయకులు వెలుముల రాంరెడ్డి,ఉచ్చిడి బాల్ రెడ్డి,మాదాస్ అనిల్,దికొండ దశరథం,మిడిదొడ్డి భాను,కర్ణాకర్,దేవిరెడ్డి,నవీన్, వంశిగౌడ్,సత్యం,రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుని అరెస్ట రిమాండ్

వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): ఈ నెల రెండో తేదీన జరిగిన సిర్రం మహేష్ హత్య కేసులో నిందితుడైన దర్ర తిరుపతిని శనివారం అరెస్ట్ చేసి, రిమాండ్ కి పంపించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సిర్ర మహేష్ కి గత 12 సంవత్సరాలు క్రితం పద్మతో వివాహం జరగగా, ఇద్దరు కూతుర్లు ఉన్నారన్నారని తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలతో భార్యతో విడిపోయి, సిర్రం మహేష్ ఒంటరిగా ఉంటున్నాడని తెలిపారు. గత సంవత్సరం నుండి మహేష్ వేములవాడలో బిల్డింగ్ మేస్త్రిల దగ్గర కూలీగా పని చేస్తూ జీవిస్తున్నాడని, గత ఆరు నెలల నుండి భగవంతరావు నగర్ కు చెందిన బుట్టి శ్రీనివాస్ రేకుల రూమ్ లో కిరాయికి ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడని అన్నారు. కాగా భగవంతరావు నగర్ కి చెందిన ధర్ర తిరుపతి కూడా బిల్డింగ్ మేస్త్రీల దగ్గర కూలీగా పని చేస్తూ సిర్రం మహేష్ తో స్నేహం ఏర్పడిందని, గత నాలుగు నెలల నుండి సిర్రమ్ మహేష్ యొక్క రూమ్ లో దర్ర తిరుపతి ఉంటున్నాడన్నారు. కాగా తిరుపతి కూడా ఒంటరి జీవితం గడుపుతున్నాడని, ఈ క్రమంలో శిర్రం మహేష్ రూమ్ లో వుంటున్నందుకు తిరుపతి కిరాయి డబ్బులు ఇవ్వడం లేదని, కిరాయి లేకుండా ఫ్రీగా ఉంటున్నాడని సిర్రం మహేష్ దర్రా తిరుపతిని రోజు సూటి పోటి మాటలతో వేధిస్తుండేవాడని, మానసికంగా వేదించడంతో అతని వేదింపులు బుట్టి శ్రీనివాస్ కి చెప్పుకుంటూ దర్ర తిరుపతి బాధపడుతుండే వాడన్నారు. అలాగే మహేష్ తిరుపతిని మిగతా కూలీల ముందు చులకనగా మాట్లాడేవాడని, అట్టి విషయం మనసులో పెట్టుకొని తిరుపతి మహేష్ ని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో ఏప్రిల్ 1వ తేదీ రాత్రి మహేష్ రూమ్ కి వెళ్ళి మృతునికి బాగా మద్యం త్రాగించి, మృతుడు మద్యం మత్తులో ఉండగా నిందితుడు పెద్ద సిమెంట్ బండరాయి మహేష్ ముఖంపై పలుమార్లు కొట్టి చంపి, అక్కడి నుండి పారిపోయాడన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు నిందితున్ని చెక్కపల్లి రోడ్డులో సబ్స్టేషన్ దగ్గర వేములవాడ ఇంచార్జీ సిఐ శ్రీనివాస్ తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుకుని, క్రైం సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి అక్కడ పొదల్లో దాచిన రక్తపు మరకలు గల నిందుతుని బట్టలు, హత్యకు ఉపయోగించిన సిమెంట్ బండరాయిని స్వాధీనం చేసుకొని, నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిఐ శ్రీనివాస్, ఎస్సై అంజయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుక

కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): మండ పరిధిలోc సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



వేడుకను% "%ర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక సూచన మేరక%" ఈ కా%ర్యక్రమ%ం "%ర్వహించినట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐదగాడ్యుయేషన్ డే ను% "%ర్వహిస్తుందన్నారు. అంగన్ వాడీ కేంద్రగా ప్లి ఇప్పటివరక%" %నేర్చుక%"%న్న చదగా వారి ప్రతిభ గుర్తించి ప్రగతి పత్రాను అందజేశారు. మూడు సంవత్సరాు cండిన ప్లిను అంగన్ వాడీ కేంద్రcకc పంపించాc ప్లికc పాు, గుడ్లు, బాలామృతం, పౌష్టికాహారం అ%'న %విధంగా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ప్రతిభ, సునంద, సామత, సువరc ఆమాు, క్ష్మి, గంగు, క్ష్మి, ఏ. ఎన్.ఎం విజయక్ష్మి, ఆశ కార్యకర్త అన్నపూం%', %ఎం.ఎల్. హెచ్.పి మమత, చిన్నారు త్లు తదితరు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రాములోరి కళ్యాణం నిర్వహిస్తాం: ఆర్డిఓ రాజేశ్వర్

వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): ఈ నెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాజన్న ఆలయంలో నిర్వహించే శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అశేష భక్త జనానికి చేయవలసిన ఏర్పాట్లపై శనివారం స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ అధ్యక్షతన చైర్మన్ గెస్ట్ హౌస్ లో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ వారిచే రథోత్సవం, అన్ని ఇతర ప్రముఖ ప్రదేశాలలో కల్యాణ వేదిక వద్ద శాంతి భద్రతల నిర్వహణకు ఏర్పాట్లు చేయుటకు, వైద్య, ఆరోగ్య శాఖ వారిచేవైద్య శిబిరాల నిర్వహణ అంబులెన్స్ ఆరోగ్య సిబ్బందిని నియమించడం, వేములవాడ





మునిసిపాలిటీ వారిచే పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, టిఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులు నడుపుటకు, సెస్ వారిచే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు,అగ్నిమాపక విభాగం దాని సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్లను ఉంచడం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారిచే వేములవాడ (ముఖ్యంగా శ్రీ బద్ది పోచమ్మ దేవాలయం వద్ద), చుట్టుపక్కల గ్రామంలో మత్తు మందు అమ్మకాలపై నిషేధం విధించుటకు, దేవస్థానం నుండియాత్రికుల బస ఏర్పాటు (చౌల్ట్రీలు మరియు పెండల్స్) మొత్తం దేవస్థానం ప్రాంతంలో పారిశుద్ధ్యం, ధర్మ గుండంలో యాత్రికులకు సరఫరా చేసే క్యూ-లైన్ల భద్రతా చర్యలు, రథోత్సవం పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ కోసం కల్యాణోత్సవం, అదనపు కార్మికుల నియామకం చేసి, మెయింటెనెన్స్ క్యూ లైన్ కోసం సత్యసాయి వాలంటీర్లను నియమించడం, క్యూలైన్ వెంబడి, కల్యాణోత్సవం ప్రాంగణాల్లో, ఇతర అవసరమైన ప్రదేశాలలో యాత్రికులకు తాగునీటి సరఫరా చేయుటకు తగు సూచనలు చేశారు. ఈసమావేశంలో రాజన్న ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఆలయ అధికారులు, మునిసిపల్, మెడికల్, అధికారులు పాల్గొన్నారు.

## మధిరలో రంజాన్ ఈద్ కా తోఫాల పంపిణీ

**ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ మధిర వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తోఫాల పంపిణీ కార్యక్రమం**
**భవిష్యత్తులోను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ**
**ముస్లిం సోదరులు రంజాన్ పండగ ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలి**

మధిర ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి

రంజాన్ ఈద్ కా తోపాల పంపిణీ కార్యక్రమము శనివారం మధిర జామియా మసీద్ నందుగల షాదీ ఖానా లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మధిర మండలము నుండి పేద ముస్లిం సోదర సోదరీమణులకు 500 మందికి ఈద్ తోఫాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభించినది. ముస్లిం మత పెద్దలు మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద ముస్లిం కుటుంబాల వారు పెద్ద ఎత్తున హాజరు కావడంతో కార్యక్రమం విజయవంతం అయింది ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముదిగొండ మండలం నందు 300 మందికి ఈద్ తోఫాలను బోనకల్ మండలం నందు 300 మందికి ఈద్ తుఫాను మధిర మండలమునందు 500 కుటుంబాలకు ఈద్ తోఫాలను మధిర పట్టణమునందు 200 కుటుంబాలకు ఈద్ తోఫాలను ఎర్రుపాలెం మండలము నందు 300 కుటుంబాలకు ఈద్ తోపాలను మొత్తంగా 1600 కుటుంబాలకు పెద్ద ఎత్తున ఇద్ తోఫాలను మధిర నియోజకవర్గ స్థాయిలో పంపిణీ చేయడం జరిగినదని



వారి సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులోనూ ఇదే విధంగా సామాజిక సేవ దృక్పథంతో ముస్లిం మైనార్టీలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టదల్చామని అందరి సహాయ సహకారాలు కమిటీకి అందించినచో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ముస్లిం సమాజానికి మరింత సేవా అందించడానికి ముస్లిం ఐక్య సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఆనందోత్సాహాలతో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని తెలియచేసినారు. ఈ సమావేశమునందు సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, సహాధ్యక్షులు షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్), ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, కోశాధికారి షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, మండల కమిటీ అధ్యక్షులు షేక్ గాలిబ్, సహాధ్యక్షులు మహమ్మద్ జమీర్, షేక్ సైదులు సెక్రెటరీ షేక్ జాకీర్ హుస్సేన్, కోశాధికారి పెద్దలు షేక్ మీరా సాహెబ్, షేక్ మహబూబ్ సుభాని, సయ్యద్ కరీం, షేక్ హైదర్, షేక్ మొహిద్దిన్ మరియు తదితర ముస్లిం సంఘ కమిటీ పెద్దలు కమిటీ సభ్యులు పలువురు ముస్లిం కుటుంబాల వారు పాల్గొన్నారు

## చలో తుక్కగూడ... సభను విజయవంతం చేయాలి

చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో భారీగా తరలి వెల్లిన కాంగ్రెస్ శ్రేణులు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :

మండల పరిధి లోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, పాపాయిగూడెం, కొక్కిరేణి, దమ్మాయిగూడెం, పాతర్లపాడు, జల్లేపల్లి, కాకరవాయి గ్రామాల




నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఛలో తుక్కగూడ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఛలో తుక్కగూడ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారని అన్నారు. అందులో భాగంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యార్ధి ఎవరైనా అత్యధిక మెజారిటీతో గెలిపించడం ఖాయమని చావ శివ రామకృష్ణ జోస్యం చెప్పారు. ఈ కారక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, పోట్ల కిరణ్, జాల కిరణ్, పోట్ల ప్రవీణ్, గుగులోత్ వీరన్న, రాయిండ్ల సుందరయ్య, కొమ్ము భాస్కర్, పీడియాల నవీన్, ఇస్లావత్ ఎంటెక్ రవి, తాటికొండ కిరణ్, చామకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ స్థాయి ర్యాంకులలో ప్రతిభ విద్యార్థులు

కల్లూరు ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి) :

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఒకటి,మూడు,ఐదు సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల కల్లూరు విద్యార్థినీ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ర్యాంకులు సాధించి విజయ ప్రభంజనం సృష్టించినారు.డిగ్రీ తృతీయ ఇయర్ బీఎస్సీ బిజెడ్సి 5వ సెమిస్టర్ లో పి.లావణ్య 9.34/10, వి.శ్రావ్య 9.17/10 ఎస్.కె ఫర్హాన 9.15/10 యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారు. తృతీయ సంవత్సరం బి ఎస్ సి ఎం సి సి ఎస్ లో కే.కల్పన 8.19/10 ఎం.ప్రసన్న జ్యోతి 8.10/10 కె.నాగమల్లేశ్వరి 8.05/10, తృతీయ సంవత్సరం బీకాం పి.ప్రజ్ఞ తేజ 8.58/10 ఎం.ప్రియాంక 8.24/10, ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ బీఎస్సీ బిజెడ్ సి ఎం.గౌతమి 8.16/10, బీఎస్సీ ఎం సి సిఎస్ మూడవ సెమిస్టర్ ఆర్. ఉమారాణి 8.42/10,బిఎ మూడవ సెమిస్టర్ ఎండి.అఫ్రా 8. 44 /10 ,ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ బీకాం వి. ఉమాధనలక్ష్మి 8.23/10, ఎంసిసిఎస్ మొదటి సెమిస్టర్ జె.అఖిల 8.56/10 మార్కులు సాధించినారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు వారి యొక్క తల్లిదండ్రులను ప్రతిభ విద్యాసంస్థల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు,ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్,ప్రతిభ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి నాగేశ్వరరావు,ఆర్.ప్రసాద్ రావు,అధ్యాపకులు విద్యార్థులను అభినందించినారు.



## రాష్ట్రంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి

వరి పంటకు 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలి.
ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి.
హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.
ఆర్డీవో కు వినతి పత్రం సమర్పణ.

భద్రాచలం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు రాష్ట్రంలో రైతాంగ ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండిపోతున్న పంట పొలాల రైతుల ఆవేద నపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు కొరకు





టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ .మానె రామకృష్ణ. గొడవర్తి నరసింహమూర్తి .తాంద్ర వెంకట రమణారావు . వాసు రాజు లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ప్రజలకు అమలు గాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని కేవలం గత ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే మేడిగడ్డ ప్రాజెక్టు వ్యవహారం చూపించి రైతులకు నీరు వదలకుండా కక్షపూరితంగా పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని రైతుల ఉసురు కాంగ్రెస్ కి తప్పకుండా తగులుతుందని అన్నారు. ఎన్నికల్లో వరి పంటకు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పి 4 నెలల కాలంలో ఐదు రూపాయలు కూడా బోనస్ ఇవ్వలేదని ఆరోపించారు. డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు మేలుకో లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేంతవరకు బిఆర్ఎస్ నిష్క్రమించని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో లిబిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు. పిల్లారి శెట్టి మురళి .దర్రా దామోదర్,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యాలు. దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి. టిఆర్ఎస్ పార్టీ చర్ల మండలం నాయకులు దొడ్డి తాతారావు. అజీజ్ రాము .అయినవోలు పవన్ కుమార్. తెల్లం లక్ష్మీనారాయణ .పంజా రాజు .కాకి అనిల్. కృష్ణ. దుమ్ముగూడెం మండల కార్యదర్శి కణితి రాముడు. ఉబ్బా వేణు. జానీ పాషా. దామెర్ల శ్రీను . లంకా శివ. భద్రాచలం మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్. కోటగిరి ప్రబోధ్ కుమార్ .కోలా రాజు మహిళా నాయకులు సీతామహాలక్ష్మి .గుంజ ఏడుకొండలు .లంకపల్లి విశ్వనాథ్ .దారపునేని రాంబాబు .రామకృష్ణ. శివ. గుంజ బాబు .తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంటు, నీళ్లు లేక మిగిలినవి కన్నీళ్లే

ఇల్లందు, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కింద రూ. 15వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ప్రజలు, రైతులు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతరం మాజీ





పాలనలో రైతులకు కరెంటు, నీళ్లు లేక చివరకు కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, ఎండిన పంటకు ఎకరాకు రూ.25 వేలు వెంటనే చెల్లించాలని, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, చనిపోయిన రైతులకు నష్ట పరిహారంతో పాటు, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు, ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలు, రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నీరు లేక ఎండిన పంటలకు నష్టపరిహారం క్వింటాలకు రూ.500లు బోనస్ తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి రైతులు, రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు ఏనాడు కూడా ఆగింది లేదని, నేడు అధికారంలో ఉన్న గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, టేకులపల్లి, బయ్యారం, గార్ల మండలాల అధ్యక్షులు బొమ్మర వరప్రసాద్, తాత గణేష్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు పొనుగంటి రాధాకృష్ణ, మూడు కృష్ణ ప్రసాద్, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, కటకం పద్మావతి, యలమందల వీణ, తోట లలిత శారద, సామల మాధవి, సిలివేరి అనిత, సంద బిందు ప్రవీణ్, చీమల సుజాత, పాబోలు స్వాతి కిరణ్, వాంగుడోత్ తార, నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, పివి కృష్ణారావు, లాల్ సింగ్, జబ్బార్, అబ్దుల్ నబీ, వసంత్ రావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, సనా రాజేష్, సర్దార్, పాలడుగు రాజశేఖర్, రామ్ లాల్ పాసి, ఈదుల ముత్తయ్య, తుంగపల్లి మహేష్, రవికాంత్, చాంద్ పాషా, నీలం రాజశేఖర్, సదరం మహేష్, శ్రీకాంత్, దేరంగుల పోశం, గంద్రాతి చంద్రావతి, నారాయణమ్మ, గంగుల సత్యనారాయణ, కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, బానోత్ పూల్ సింగ్, తేజావత్ రవి నాయక్, కుమ్మరి కిరణ్, రాంబాబు, ఆదూరి ప్రసాద్, కొనకాంచి శంకర్, మంచాల వెంకన్న, కల్తీ పాపారావు, కల్తీ రాంప్రసాద్, ముప్పాలా రాము, గండమల రమేష్, ఎన్నామల కృష్ణ, వినయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి రెండవ వంతెన ప్రారంభానికి రెడీ

10 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత తుది దశకు చేరుకున్న వంతెన నిర్మాణ పనులు.
మంత్రి తుమ్మల చొరవతో ఎట్టకేలకు తీరనున్న భద్రాద్రి వాసుల కల.

భద్రాచలం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి.

భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మాణం చేపట్టిన రెండో వంతెన పై రాకపోకలకు ఈనెల 17న శ్రీరామనవమికి మోక్షం లభించనుంది.



దాదాపు ముహూర్తం ఖరారు కావడంతో పదేళ్ల నిరీక్షణకు తెరపడనుంది. ఈ ఏడాది నవమికి వంతెనను ప్రారంభిస్తామని నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం భద్రాచలం వచ్చిన మంత్రి తుమ్మల చెప్పిన మాటలు నిజం కానున్నాయని అధికారులు తెలియజేస్తున్నారు. భద్రాచలం వచ్చే భక్తులతో మరియు 3 రాష్ట్రాల కలుపుతూ రవాణాకు అనుకూలంగా ఉన్న ఇప్పుడు ఉన్న వంతెన భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటు శిథిలావస్థకు చేరుకుంటున్న తరుణంలో, కేంద్ర గవర్నమెంట్ 2014లో కొన్ని కోట్ల వ్యయంతో మరో బ్రిడ్జి శాంక్షన్ చేసింది. ఈ బ్రిడ్జి కన్స్ట్రక్షన్ కోసం రాజ్ దీప్ అనే సంస్థ కు నూతన బ్రిడ్జి నిర్మాణ ఒప్పందం జరిగింది . 2014 లో మొదలైన బ్రిడ్జి గత సంవత్సరం వరకు సగం పిల్లర్ ల వరకే పరిమితం అయింది, నిర్మాణం మధ్యలో రెండు పిల్లర్లు ఇంజనీరింగ్ లోపాలున్నాయని కూల్చివేయడం జరిగింది. బ్రిడ్జి పనులు చేసిన వర్కర్లకు జీతాలు సరిగా ఇవ్వడం లేదని, పని చేయడానికి సరైన మెటీరియల్ లేదని బ్రిడ్జి నిర్మాణానికి వచ్చిన వర్కర్లు వెళ్లి పోవడం జరిగింది.... ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో జిల్లా మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కొంత బ్రిడ్జి నిర్మాణం వేగవంతం జరిగినప్పటికీ,గత ప్రభుత్వంలో బ్రిడ్జి పనులు నాణ్యతగా ఉన్నాయ లేవా అని పరిశీలించిన అధికారులు ఉండేవారే కాదు.బ్రిడ్జి కట్టడానికి తెచ్చిన ఐరన్ శిధిలావస్థకు చేరుకుంటూ ఉండేది, ఇంకో పక్క బ్రిడ్జి కి వేసిన భీములు నాణ్యత లేకపోవడంతో పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతూ ఉ ండేది.. ఈ బ్రిడ్జి అలాగే నాసిరకం పనులతో నిర్మాణం జరిగితే కూలిపోవడం ఖాయం అని స్థానికులు ఆందోళన వ్యక్తపరిచేవారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరలా జిల్లా మంత్రిగా నియమించబడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొదటిసారి భద్రాచలం వచ్చి, బ్రిడ్జి పనులపై పర్యవేక్షణ జరిపి, మూడు నెలల్లో బ్రిడ్జి మొత్తాన్ని అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్కు మరియు అధికారులకు అల్టిమేట్ జారీ చేసిన నేపథ్యంలో పనులను వేగవంతం చేయటం దానికి అనుగుణంగానే అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నాణ్యత లోపించిన పనులను మరల జరిపించి ఈ శ్రీరామనవమి కి అందుబాటులోకి తేనుండటం, చక చక జరిగిపోయినవి. మొత్తానికి 10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన రెండో బ్రిడ్జి ఈ శ్రీరామనవమికి అందుబాటులోకి రాను%శీ%డటంతో హర్షం వ్యక్తం చేస్తున్న భద్రాచల ప్రాంతవాసులు మరియు సుదూర ప్రాంతాల నుంచి భద్రాచలానికి వచ్చే రామ భక్తులు.

## ప్రభుత్వ కళాశాల సరిహద్దులను పరిశీలించిన సీఈవో

కారేపల్లి, ఏప్రిల్ 6,

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల జిల్లా పరిషత్ పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలకు సంబంధించిన స్థలం సరిహద్దులను శనివారం ఖమ్మం జిల్లా పరిషత్ సీఈవో వినోద్ పరిశీలించారు. మన ఊరు మనబడి పథకం కింద జిల్లా పరిషత్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయి అయితే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టే క్రమంలో సరిహద్దుల వివాదం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో పాఠశాలకు సంబంధించి గతంలో సర్వేలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ఏర్పాటు జరిగేలా పరిశీలించాలని ఎంపీడీవో, ఎమ్మార్వో లకు కు సూచించారు. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల స్థలంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోవడంతో పాటు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారాయి ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించి పాఠశాల సరిహద్దుల వివాదం ఓ కొలిక్కి రానున్నదని మండల ప్రజలు ఆశిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. సురేందర్, ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, సింగరేణి సెక్రటరీ ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించిను జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి.

ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.





బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్ మెంట్ లు 106, పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు, వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు అమ్మడం జరిగిందని, వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ సందర్భంగా నిత్యావసర వస్తువుల పంపిణి

## సయ్యద్ మదార్ సాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ సయ్యద్ ఇమామ్

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :

పవిత్ర మాసం రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ తోఫా పేరుతో నిత్యవసర వస్తువులను గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు సీఎం డి, సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ సయ్యద్ ఇమామ్ శనివారం తిరుమలాయపాలెం మండలం జింకలు గూడెం లో కుమారుడు సయ్యద్ ఖాసిఫ్ తో కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు






తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో, కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామంలో 37 మంది మైనారిటీ కుటుంబాలకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మొత్తం 800 నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మైనారిటీలను ఆయన కోరారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. 2020, 2021 లో కరోనా సందర్భంగా ఈ తోఫా ను పంపిణీ చేయడం ప్రారంభించామని అప్పటినుండి ఇప్పటివరకు గత ఐదేళ్లుగా క్రమం తప్పకుండా నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద పిల్లలకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, వైద్యం కోసం కూడా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నగర్ గ్రామ ప్రజలతోపాటు గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సిహెచ్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హంతకులు దర్జాగా ఉన్నారు

మొదటిపేజీ తరువాయి..

హంతకులు అధికారంలో ఉంటే ఎప్పటికీ న్యాయం జరగదన్నారు. వైఎస్ వివేకా హత్యపై ఐదేళ్లుగా జరుగుతున్న పోరాటంలో ఎన్ని కష్టాలుంటాయో ఇప్పుడు అర్థమైందని చెప్పారు. ఎన్నికల వేళ వైఎస్ సునీతా రెడ్డి సంచలనానికి తెరలేపారు. వైఎస్ వివేకా హత్య కేసులో న్యాయం చేయాలంటూ 'జస్టిస్ ఫర్ వివేకా' పేరుతో ప్రజెంటేషన్ ఇచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకానంద రెడ్డి హత్య ఒక రాజకీయ కుట్రగా అభివర్ణించారు. 2009 వైఎస్ఆర్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను కుట్రలో భాగంగా పేర్కొన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీలతో సబంధం లేదని సునీత స్పష్టం చేశారు. తనకు కావాల్సిన న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. అందులో భాగంగానే రాజకీయ పార్టీలు,



బ్యూరో క్రాట్స్‌ని కలిశానని, కలుస్తానని స్పష్టం చేశారు. ఎవరి పని వాళ్ళు చేస్తే తనకెలాంటి అభ్యంతరం లేదన్నారు. తనకు ఫేవర్ చేయాలని కూడా తాను కోరుకోవడం లేదన్నారు. వివేక కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. తనకు చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి అని వివరించారు. అవినాష్ రెడ్డిని గెలవకుండా చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. తన పోరాటం రాజకీయం కోసం కాదని.. న్యాయం కోసమని స్పష్టం చేశారు. 2009కి ముందు వైఎస్ఆర్, వివేకా ఎవరో ఒకరు కడప ఎంపీగా పోటీ చేశారు. వైఎస్ఆర్ చనిపోయిన సమయంలో జగన్ ఎంపీగా ఉన్నారు. పులివెందులలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగింది. చర్చలో వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ముందుకు వచ్చింది. ఆయన పోటీ చేయడాన్ని వివేకా అంగీకరించలేదు. షర్మిల లేదా విజయమ్మ పోటీ చేయాలని వివేకా చెప్పారు. ఈ సమయంలో వివేకాకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అయితే..దీనిని జగన్ వ్యతిరేకించారు. ఆ తర్వాత జగన్, విజయమ్మ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బయటకు వచ్చారు. 2011 ఉప ఎన్నికలో జగన్, విజయమ్మ పోటీ చేశారు. ఆ తర్వాత జగన్‌తో ఉండాలని నిర్ణయించి వివేకా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తర్వాత సీబీఐ కేసుల్లో జగన్ అరెస్టయి జైలులో ఉన్నారు. షర్మిల పార్టీని భుజాన వేసుకుని నడిపించింది. జగన్ వెంట వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేల రాజీనామా తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో షర్మిల ప్రచారం చేసి గెలిపించారు. ఉప ఎన్నికల్లో విజయం తర్వాత షర్మిలకు ఆదరణ వస్తోందని పక్కనపెట్టారు. 2014 ఎన్నికల్లో కడప నుంచి ఆమె పోటీ చేస్తారని అందరూ భావించారు. అయితే.. ఆ స్థానాన్ని అవినాష్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. ఇది వివేకాకు ఇష్టం లేదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమిపాలయ్యారు. అవినాష్ కుటుంబం వెన్నుపోటుతో ఆయన ఓటమిపాలైన విషయం స్పష్టమైంది. నా కుటుంబంలోని వారే వివేకాను హత్య చేశారని నేను మొదట నమ్మలేదు. వారిని సంపూర్ణంగా విశ్వసించడం నేను చేసిన పొరపాటు అని ఆమె అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని అంతా తానై షర్మిల చూసుకుందన్నారు సునీత. 3,000 కిలోమీటర్ల పాదయాత్రను జగన్ కోసమే షర్మిల చేసిందని గుర్తు చేశారు. పార్టీ కోసం పనిచేసిన కుటుంబ సభ్యులు షర్మిల, వివేకాకు జగన్ అన్యాయం చేశారని ఆరోపించారు. జగన్ జైల్‌లో ఉన్న సమయంలో 2012 బై ఎలక్షన్లలో షర్మిల పోరాటంతోనే వైసీపీకి సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. షర్మిల చరిష్మా చూసి అక్కసుతో ఆమెను దూరం పెట్టారని ఆరోపించారు. 2019 ఎలక్షన్‌లో షర్మిలకు కడప లేదా వైజాగ్ నుండి సీటు ఇస్తారని భావించారన్నారు. కానీ, షర్మిలకు ఎలాంటి సీటును జగన్ కేటాయించలేదన్నారు.2024 ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోవాలి షర్మిల గెలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సునీత. తమ కుటుంబంలో కడప ఎంపి సీట్ చాలా కీలకం అని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చనిపోయాక 2009 నుండి కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయని అన్నారు. కడప ఎంపీ, పులివెందుల ఎమ్మెల్యే సీట్లలో తమ కుటుంబం నుండే పోటీ చేశారని సునీత పేర్కొన్నారు. 2009 ముందు వరకు ఎంపీగా వివేకా, ఎమ్మెల్యేగా వైఎస్ఆర్ పోటీ చేస్తూ వచ్చారన్నారు. సీబీఐ , కోర్టులలో న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందని.. అందుకే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నానని చెప్పారు. అవినాష్ రెడ్డి లాంటి హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు అన్నదే తన ధ్యేయం అని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో సానుభూతి కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు సునీత. 2019 ఎన్నికల్లో అవినాష్ గెలుపు కోసమే వివేకా ప్రచారం చేశాడని.. కానీ అవినాష్ వాళ్ళు చంపాలనుకున్నారని సునీత ఆరోపించారు. రేపటి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోయినా కూడా తన పోరాటం కొనసాగుతుందని సునీత స్పష్టం చేశారు.

# ఉండి టిక్కెట్ ఎగరేసుకు పోయిన రఘురామ

## టిక్కెట్ కేటాయిస్తూ చంద్రబాబు నిర్ణయం

భీమవరం,ఏప్రిల్6(: టీడీపీలో చేరిన రఘురామకృష్ణం రాజుకు టికెట్ ఖరారు అయ్యింది. చంద్రబాబు ఆయనకు ఉండి నియోజకవర్గాన్ని కేటాయించారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే చంద్రబాబు నిర్ణయంపై ఆగ్రహంగా ఉన్నారు. ఎంపీగా గెలిచి.. ఐదేళ్లపాటు వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. తొలుత ఆయన ఎంపీగా పోటీ చేస్తారని భావించినా.. వీలు కాకపోవడంతో టీడీపీ నుంచి ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇదిలాఉంటే.. ఉండి నియోజకవర్గానికి తొలుత రామరాజు పేరును టిడిపి ప్రకటించింది. తాజాగా సమీకరణల నేపథ్యంలో ఆ టికెట్‌ను రామరాజుకు కాదని.. రఘురామకృష్ణం రాజుకు ప్రకటించింది టీడీపీ అధిష్టానం. 2019లో రఘురామకృష్ణం రాజు వైసీపీ నుంచి నరసపురం ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఏకంగా సొంత పార్టీ అధిష్టానంపైనే అనేక విమర్శలు, ఆరోపణలు చేశారు. దాంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది వైసీపీ అధిష్టానం. అయినప్పటికీ.. అటు పార్టీకి రాజీనామా చేయకుండా.. ఇటు వేరే పార్టీలో చేరకుండా ఉంటూ వచ్చారు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటం.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవడంతో రఘురామకృష్ణం రాజు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు టీడీపీలో చేరారు. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకు ఉండి నుండి టికెట్ కేటాయించటంతో టీడీపీలో అసమ్మతి సెగ రగిలింది. తనను కాదని రఘురామకు టికెట్ కేటాయించటంపై సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్ ని అడ్డుకొని నిరసన తెలియజేసారు .మంతెన రామరాజుకే టికెట్ కేటాయించాలని ఆందోళనకు దిగారు. రఘురామకు టికెట్ ఇవ్వటాన్ని సహించేది లేదని మండిపడ్డారు. మంతెన రామరాజును చంద్రబాబు నిండా ముంచారని అంటున్నారు ఆయన అనుచరులు. పార్టీలో చేరిన రఘురామకు 24గంటలు కూడా గడవక ముందే టికెట్ ఇచ్చి పార్టీని నమ్ముకొని ఉన్న మంతెనకు తీవ్ర అన్యాయం చేసారని మండిపడుతున్నారు కార్యకర్తలు.టీడీపీ నాయకులకు కాకుండా తన సొంత మనుషులకు,జనసేన, బీజేపీ నాయకులకే చంద్రబాబు టికెట్ ఇచ్చారని ఆరోపిస్తున్నారు. రఘురామకు టికెట్ అనౌన్స్ చేసిన వెంటనే నిరసన సెగ రాజుకున్న నేపథ్యంలో చంద్రబాబు పునరాలోచిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

## హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

మొదటిపేజీ తరువాయి..

కొంపెల్ల మాధవీలతకు హై సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఆమెకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై మాధవీలత పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఓ ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది పోలీసు సిబ్బంది సెక్యూరిటీగా ఉంటారు. ఆరుగురు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమెకు ఎల్లప్పుడూ భద్రతగా ఉంటారు. మరో ఐదుగురు సాయుధులైన గార్డులు మాధవీలత ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు. పొలిటికల్ లీడర్స్, వ్యాపారవేత్తల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సెక్యూరిటీ కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. మాధవీలత ప్రముఖ విరించి ఆస్పత్రి చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఈమె గత కొంతకాలంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ యాకుత్‌పురాలోని సంతోశ్‌నగర్‌లో పుట్టి పెరిగిన మాధవీలత.. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివారు. ఆర్టిస్ట్, ఫిలాసఫర్, భరతనాట్య నృత్యకారిణి, ఎంటర్ప్రెన్యూర్ అయిన మాధవీలత.. విరించి గ్రూఫ్ ఫౌండర్ కొంపెల్ల విశ్వనాథ్‌ను 2001లో మ్యారేజ్ చేసుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా



పాతబస్తీ వేదికగా గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి.. హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పాతబస్తీలో ఇప్పటివరకు ఓటమి చూడని అసదుద్దీన్ ఒవైసీపై ఆమె పోటీ చేస్తున్నారు. ఈసారి ఆయన్ను ఓడించి తీరుతానని మాధవీలత గట్టిగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సున్నితమైన పాతబస్తీలో ఆమె ప్రచారం, పర్యటనలు ఉండటంతో.. కేంద్రం వై ప్లస్ సెక్యూరిటీ కల్పించింది.

# మండుటెండల్లో చల్లటి వార్త

మొదటిపేజీ తరువాయి..

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

# హుజూరాబాద్‌లో విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో బోర్నపల్లి మూలమలుపు వద్ద డ్రైవర్ బ్రేక్ వేయడంతో ట్రక్కు అదుపుతప్పింది. అదే సమయంలో బైక్‌పై వస్తున్న ముగ్గురు యువతీయువకులపై మట్టి పడింది. దీంతో వెంటనే వారిని హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విజయ్, సింధుజ ఇద్దరు మృతిచెందారు. వర్ష అనే యువతి చికిత్స పొందుతూ చనిపోయింది. మృతులు బోర్నపల్లికి చెందిన వారే. వారంతా పెద్దమ్మ బోనాల జాతరకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై

# సిబిఐ విచారణ

మొదటిపేజీ తరువాయి..

పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారని లేఖలో నేతలు తెలిపారు. మరికొందరు పోలీసుల పై దర్యాప్తు కొనసాగుతున్నదని ..ఈ సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ భద్రతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాగిందని, ఇందులో అసలు సూత్రధారులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలన, అభివృద్ధిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం, ధరణి,



ట్యాపింగ్‌లో గత పాలకుల ప్రమేయం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కేసులో నిజనిజాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణ జరపాలని గవర్నర్ ను అభ్యర్థించింది. లేఖపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపి లక్ష్మణ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అందుకు సీబీఐకి ఈ కేసును అప్పగిస్తేనే అసలు దోషులు బయటపడతారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం నడిచిందన్న వార్తలు కలవరపెడుతున్నాయన్నారు. సీబీఐకి ఈ కేసును అప్పగించినప్పుడే న్యాయం జరుగుతుందని కె. లక్షణ్ అన్నారు. ప్రభుత్వం కూడా సీబీఐకి అప్పగించి చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టామ్ అండ్ జెర్రీ మాదిరి కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుంటు న్నాయని ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలతో ప్రతిరోజు పతాక శీర్షికల్లో వార్తలు వచ్చేలా రేవంత్ కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ అనేక ఆరోపణలు చేసిందని, కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని లక్ష్మణ్ మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ దానిపై ఇప్పటి వరకు విచారణ జరిపించలేదు. ధరణి పోర్టల్ పై కమిటీ వేసి మసిపూసి మారేడుకాయ చేశారు. మద్యం విక్రయాలు, విద్యుత్ కొనుగోళ్లలోనూ అవినీతి జరిగింది. వాటిపైనా విచారణ జరిపించడం లేదని ఫైర్ అయ్యారు. 2018అసెంబ్లీ ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికలు, దుబ్బాక, మునుగోడు బై ఎలక్షన్లలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిందే ఫోన్ ట్యాపింగ్ వల్ల. ఇవన్నీ తెలిసి కూడా ఎందుకు ఉపేక్షిస్తున్నారో.. రేవంత్ సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నమాజ్ నుంచి వస్తున్న యువతిపై దాడి

అమరావతి,ఏప్రిల్ : నంద్యాలలో నమాజ్ చేసుకొని వస్తున్న ముస్లిం యువతిని వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అవమానించడాన్ని టీడీపీ తీవ్రంగా ఖండిస్తుందని ఏపీ టీడీపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింల పై దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముస్లింల ద్రోహి జగన్ రెడ్డి అని, ముస్లింలపై జాతి అహంకారంతో జగన్ రెడ్డి అండ్ కో విర్రవీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ముస్లింలను నమ్మకూడదు' అని ముస్లిం జాతిని అవమానించిన వైసీపీకి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. మొన్న శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో వైసీపీ అభ్యర్థి బంధువు వహీద అనే ముస్లిం మహిళపై చెప్పుతో దాడి చేశారని గుర్తుచేశారు. అలాగే గతంలోను వైసీపీ నాయకుల ఒత్తిడి తట్టుకోలేక అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు.

## మేము ప్రతిష్టాత్మక రామమందిరం

# నిర్మించాం

మొదటిపేజీ తరువాయి..

రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.



### పార్లమెంట్ పరిధిలోకి

# ఈడీ, సీబీఐ

మొదటిపేజీ తరువాయి..

అవసరమైన చర్యలను సీపీఐ తీసుకుంటుంది. సంపద పన్ను, వారసత్వ పన్ను వంటి పన్ను వనరుల బేస్‌ను విస్తరిస్తాం. ఆర్థిక వ్యవస్థ మరింత ఈక్వల్‌గా, న్యాయబద్ధంగా ఉండేందుకు కార్పొరేట్ టాక్స్ పెంచుతాం' అని ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఐ వాగ్దానం చేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని, రిజర్వేషన్ల పరిమితిపై రాజకీయంగా, చట్టబద్ధంగా పార్టీ పోరాడుతుందని సీపీఐ వాగ్దానం చేసింది. డీలిమిటేషన్, జనగణన వంటి క్లాజ్‌లను తొలగించి తక్షణం మహిళా రిజర్వేషన్ల అమలుకు పోరాడతామని తెలిపింది. జాతీయ జనగణన పక్రియను నిలిపివేసి, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కోసం తగిన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని, కులగణన చేపడతామని వాగ్దానం చేసింది. పౌరసత్వ (సవరణ) చట్టం రద్దు కోసం పనిచేస్తామని సీపీఐ వాగ్దానం చేసింది. ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద కనీస వేతనాల పెంపు, క్యాలెండర్ ఇయర్‌లో వర్కింగ్ డేస్ 200 వరకూ పెంచేందుకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ తెలిపింది. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధిస్తామని వాగ్దానం చేసింది. కేంద్రం జోక్యానికి తావులేకుండా సమాఖ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు గవర్నర్ కార్యాలయాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌పై సాగిస్తున్న పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ వాగ్దానం చేసింది. ఎంటెన్స్ పరీక్షలు వంటి రాష్ట్రాల జాబితాల్లో వచ్చే అంశాల విషయంలో రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలే కీలక విధాన నిర్ణయాలు తీసుకునే అధికారం కల్పిస్తామని తెలిపింది. నీతి ఆయోగ్ స్థానంలో తిరిగి ప్లానింగ్ కమిషన్ తెస్తామని సీపీఐ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఎన్‌సీఈఆర్‌టీ, ఇతర పాఠ్య పుస్తకాల్లో బీజేపీ తీసుకువచ్చిన అహేతక, మతపరమైన మార్పులను రద్దు చేస్తామని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ)ని రద్దు చేసి, దేశవ్యాప్తంగా 'ప్రో-పీపుల్ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' తీసుకువస్తామని తెలిపింది. లౌకిక, ప్రజాస్వామిక, ప్రజానుకూల ప్రత్నామ్నాయంగా తమకు ఓటు వేసి పార్టీని బలపరచాలని సీపీఐ ఆ మేనిఫెస్టోలో దేశ ప్రజలను కోరింది. యావత్ దేశ ప్రజానీకం కలిసికట్టుగా బ్రిటిష్ రాజ్‌ను ఓడించినట్టే, దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, జీవినవిధానాన్ని పరిరక్షించేందుకు ఆర్ఎస్ఎస్-బీజేపీ రాజ్‌ను సమష్టిగా ఓడించేందుకు ఇదే తగిన తరుణమని పేర్కొంది.

# ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం కిలోమీటర్ల దూరంలో కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఒకే ఏకే 47, ఒక ఎల్ఎంజీ ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెరిగింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చే పోయే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో తరచూ కాల్పుల ఘటనలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసాత్మక



చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. వరంగల్‌కు సమీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు ఘటనలకు మావోయిస్టులు ఎ÷-లాన్ చేశారన్న అనుమానంతో తనిఖీలు సాగుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా జరుగుతున్నాయన్న సందేహాలు పోలీసుల్లో ఉన్నాయి.

# భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు




సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967